


కలెక్టరేట్‌కు వచ్చిన చిన్నారులు 20

నాన్న లేడు..అమ్మ జైల్లో..

నెలన్నర క్రితం నాన్నని చంపేశారు. అదే కేసులో నిందితురాలిగా అమ్మని జైల్లో పెట్టారు. దీంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. తమకు దారి చూపించాలని సోమవారం మహబూబ్‌నగర్‌కు వచ్చి కలెక్టరేట్‌లో కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ని కలిసి విన్నవించారు. చిన్నారుల స్థితిని తెలుసుకొని స్పందించిన కలెక్టర్ వారిని వెంటనే ఐసీడీఎస్ హోమ్‌లో చేర్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

మంగళవారం 1, ఆగస్టు 2017, పేజీలు 20



కమలనాధుల దూకుడు

వచ్చే సాధారణ ఎన్నికలు తమకు అనుకూలంగా ఉంటాయని చెప్పుకుంటున్న బీజేపీ తమదైన పద్ధతుల్లో కార్యక్రమాలను ముమ్మరం చేసింది. జిల్లాలో అంతా తమకు అనుకూలంగానే ఉందనుకుంటున్న సమయంలో ఎదురుదెబ్బ తగిలింది. వారి మూలాలపై టీఆర్ఎస్ దృష్టి సారించింది. వారి ప్రజాప్రతినిధులను తమ పార్టీల్లో చేర్చుకున్నది. ఈ పరిస్థితుల్లో ఎలాగైనా బలపడాలని బీజేపీ క్షేత్ర స్థాయిలో, వలస వెళ్లిన వారి వార్డుల్లో దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. తరుముకొస్తున్న ఎన్నికలు, నాయకుల్లో నెలకొన్న పోటీతో వివిధ అంశాలపై కార్యక్రమాలు స్పీడ్ చేశారు. అధికార పక్షంపై దాడి మొదలు పెట్టారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి జరిగిందంటూ విమర్శలు ఎక్కుపెట్టారు... సమస్యలపై ప్రజలను కదిలించే పని షురూ చేశారు... ఈ పరిస్థితుల్లో మంగళవారం జరిగే ఆ పార్టీ జిల్లా స్థాయి సమావేశానికి బీజేపీ శాసనసభాపక్ష నేత కిషన్ రెడ్డి హాజరవుతున్నారు. కొత్తవ్యూహాలతో మరింత దూకుడుగా వెళ్లే ప్రయత్నం చేయనున్నారు.. వారి వేగం ఎంత వరకు తీసుకెళుతుందో చూడాలి.

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

- క్షేత్ర స్థాయిలో విస్తరణకు చర్యలు
- కార్యక్రమాల్లో వేగం పెంచిన నాయకులు
- నాయకుల్లో పోటీతో పెరిగిన పార్టీ కార్యకలాపాలు
- జంపింగ్‌లతో నష్టాన్ని పూడ్చుకునేందుకు నిరంతర కార్యక్రమాలు
- కొత్తరక్తాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైనం
- కీలక దశలో నేడు జిల్లా కార్యవర్గ సమావేశం
- హాజరవుతున్న పార్టీ శాసనసభాపక్ష నేత కిషన్ రెడ్డి

3

- డీసీసీ అధ్యక్షుడితో పాటు పలువురి అరెస్ట్
- కాంగ్రెస్ నేతల అరెస్ట్‌కు నిరసనగా దిష్టిబొమ్మ దహనం
- దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- ఒబేదుల్లా కోత్వాల్

ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోంది



రూరల్ పోలీస్‌స్టేషన్ లో ఉన్న డీసీసీ అధ్యక్షుడు కొత్వాల్, నాయకులు 3

మధ్య పేజీల్లో

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

అమ్మపాలు.. అమ్మృతం

మిద్దెపై నుంచి కిందపడి విద్యార్థికి గాయాలు

7

- ఉదండాపూర్‌వాసుల ఆవేదన
- ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు
- భూములు కోల్పోయేవారికి మెరుగైన పరిహారం కోసం విన్నపం
- ప్రభుత్వ స్పష్టత కోసం ఎదురుచూపు

బతుకు భరోసా ఏదీ..?



గొర్రెలను మేపుతున్న నాగయ్య 11

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఇక నుంచి ఇంటి దగ్గరికే సేవలు

● గోపాల్, మెప్మా పీడీ



పాలమూరు: మహిళా సంఘాలు, యువతకు ఉపాధి పొందేందుకు శిక్షణ, వడ్డీలేని రుణం, వీధి విక్రయ దారులను గుర్తించి ఉపాధి చూపటం తదితర సేవలను పట్టణ పేదరిక నిర్మూలన కేంద్రం (మెప్మా) అందజేస్తోంది. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో మెప్మా ఆధ్వర్యంలో సేవలు అందించేవారు. జిల్లాల పునఃర్విభజన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్, బాదేపల్లి, నారాయణపేట మున్సి పాలిటీల్లో మాత్రమే మెప్మా పనిచేస్తోందని పీడీ గోపాల్ తెలి పారు. విభజన తర్వాత మెప్మా ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను ఆయన ఆంధ్రజ్యోతికి వివరించారు.

జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలకు, ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

మహబూబ్‌నగర్, బాదేపల్లి, నారాయణపేట మున్సిపాలిటీలల్లో మాత్రమే మెప్మా సిబ్బంది పనిచేస్తున్నారు. నగర ఉపాధి కల్పన కేంద్రం, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు రుణాలు, వీధి విక్రయలదారుల సర్వే, సీఎల్‌హెచ్‌ఎస్ (సిటీ లైవ్‌లీ హుడ్ సెంటర్ - కాల్‌సెంటర్), మహిళా సంఘాల ఏర్పాటు, సెల్ఫ్ ఎంప్లాయ్ ప్రోగ్రాం, నిరాశ్రయుల కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా సేవలు అందజేస్తున్నాం.

సిటీ లైవ్‌లీ హుడ్ సెంటర్ (సీఎల్‌హెచ్‌ఎస్- నగర ఉపాధి కల్పన కేంద్రం)నుంచి ఎలాంటి సేవలు అందిస్తారు?

నగర ఉపాధి కల్పన కేంద్రంను త్వరలో మెప్మా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పౌరసేవా కేంద్రం పక్కన ఏర్పాటు చేస్తున్నాం. దాని ద్వారా ప్రజలకు ఇంటిదగ్గరికే వచ్చి సేవలు అందించేందుకు కొత్త విధానం ప్రవేశపెడుతున్నాము. కాల్ సెంటర్‌కు ఫోX చేస్తే మనకు సమాచారం అందజేసినట్లు సిటీ లైవ్‌లీ హుడ్ సెంటర్‌కు ఫోX చేస్తే ఇంటిదగ్గరికే వచ్చి పనిచేస్తారు. దీనిపై ప్రభుత్వం చెప్పిన పద్దతుల్లో సేవా రుసుంను తీసుకుంటారు. పూర్తిగా మహిళా సంఘాలు, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.

బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలిచ్చారు, రాబోయే ఏడాదికి టార్గెట్ ఎంత? వడ్డీలేని రుణం ఎంతిచ్చారు?

బ్యాంకు లింకేజీ ద్వారా 2017-18కి రూ.26.25కోట్లు ఇప్పించాలని టార్గెట్ ఉంది. అందులో మహబూబ్‌నగర్‌లో రూ.18కోట్ల ఇప్పించాలని టార్గెట్ ఉండగా ఇప్పటివరకు 9.81కోట్లను 245 మహిళా సంఘాలకు రుణాలు అందజేశాం. నారాయణపేటలో రూ.4.25కోట్లకు రూ.2కోట్లు, బాదేపల్లిలో రూ.4.00కోట్లకు కోటి రూపాయలు అందజేశాం. మిగిలిన మొత్తాన్ని 2018 మార్చి వరకు పూర్తి చేస్తాం. 2017-18లో ఇప్పటి వరకు నేటివరకు వడ్డీలేని రుణం రూ.10కోట్లను 2193మహిళా సంఘాలకు నేరుగా వారి అకౌంట్లోనే ప్రభుత్వం ఆXలైX ద్వారా వేసింది.

సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగాం కింద (ఎస్‌ఈపీ) ఎంత మందికి రుణాలు ఇచ్చారు?

2017-18లో 90మందికి బ్యాంకు ద్వారా రుణాలు ఇపించేందుకు టార్గెట్ ఉండగా ఇప్పటివరకు 40మందికి ఇప్పించాం. మిగిలిన వారికి ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక మాంద్యం, ఇతర కారణాలవల్ల ఆగినవి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో యువతీ, యువకులు పలు రంగాలలో ఉపాధి పొంది సక్సెస్ అవుతుండటం సంతోషంగా ఉంది.

నైట్ షెల్టర్ (నిరాశ్రయులకు ఆశ్రయ కేంద్రం) నుంచి ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

2015 నుంచి నైట్‌షెల్టర్ ద్వారా ఆశ్రయం లేనివారు. దిక్కులేని వారు, బిక్షగాళ్లకు పెద్దాసుపత్రిలోని నైట్ షెల్టర్‌లో ఉపాధి కల్పిస్తున్నాం. ప్రతిరోజు 30మందిని అందులోనే ఉంచి భోజన, వసతి కల్పిస్తున్నాం. గతంలో కలెక్టర్, ఎమ్మెల్యేలు సందర్శించారు. ఆపదలో ఉన్నవారిని, అన్నార్థులను ప్రభుత్వం ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన షెల్టర్‌లో సేవలను మహిళా సంఘాల సేవలు అందజేస్తున్నం.

ఎంప్లాయ్‌మెంట్ స్కిల్ ట్రెయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ (ఈఎస్‌టీఅండ్‌పీ) నుంచి ఎలాంటి సేవలు?

మూడు మున్సిపాలిటీల్లో 2017-18కు సంబంధించి 450మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి చూపించాల్సి ఉంది. నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు వస్తున్నాయి. మాడ్రన్ హైస్కూల్, పద్మావతి కాలనీలోని సెంటర్లలో శిక్షణ. మిగిలిన వారి నుంచి దరఖాస్తులు రాలేదు.

వీధి విక్రయ దారుల సర్వే పూర్తి చేశారా?

స్ట్రీట్ వెండర్స్ (వీధి విక్రయ దారులు) 2017-18లో మూడు మున్సిపాలిటీల్లో కలిపి 1782మందిని గుర్తించాం. మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి సహాయంతో వెండింగ్ జోన్‌ను గుర్తించాల్సి ఉంది. అధికారుల సహకారంతో రెడ్, గ్రీన్, అంబర్ జోన్‌లను గుర్తించాల్సి ఉంది. రెడ్‌జోన్‌లో ఎవరు అమ్మటానికి వీలుండదు, గ్రీన్‌జోన్‌లో ఎప్పటికీ వ్యాపారం చేసుకోవచ్చు. అంబర్ జోన్‌లో కొద్దిసేపు వ్యాపారం చేసుకుని మిగిలిన సమయంలో ఖాళీగానే ఉంచాలి.

బైక్ మెకానిజంలో రాణిస్తున్న యువత



కోస్గి రూరల్: ఇంట్లో ఆర్థిక పరిస్థితులను అదిగమించడానికి చదువు పూర్తైన తర్వాత స్వయం ఉపాధి కోసం యువకులు బైక్ మెకానిక్ రంగంను ఎంచుకొని రాణిస్తున్నారు. కోస్గి పట్టణంలో దాదాపుగా 18 బైక్ మెకానిక్ షాపులు ఉన్నాయి. గతంలో ఎనిమిది, పది సంవత్సరాలపాటు ఒక సీనియర్ మెకానిక్ దగ్గర పనిలో చేరి, నేర్చుకుంటారు. అలా ఎంచుకున్న పనిని ఏకాగ్రతతో నేర్చుకొని, ఆ తర్వాత తనే సొంతం మెకానిక్ దుకాణాన్ని ప్రారంభించి స్వయం ఉపాధి పొందుతున్నారు. అలా చేయడం వల్ల ఆయ నతోపాటు మరో నలుగురికి అవకాశం కల్పిస్తున్నారు. అలాగే కోస్గి పట్టణంలో ఐటీ చదివే విద్యార్థులకు ఉచితంగా మూడు నెలలపాటు ప్రతి సంవత్సరం శిక్షణ ఇస్తూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదింకుంటున్నారు. ఈ కాలంలో పల్లేటూర్లలో సైతం ప్రతి ఇంటికి ఒక్క ద్విచక్ర వాహనం తప్పనిసరైపోయింది. అలాంటి సమయంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందనే చెప్పవచ్చు. ప్రతిరోజు అనేక రకాల బైక్‌లు తమ దగ్గరకు మరమ్మతుకు వస్తుంటాయని మెకానిక్‌లు చెబుతున్నారు. కోస్గి పట్టణానికి చుట్టూ ప్రక్కల మండలాలనుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి ఇక్కడకు వచ్చి బైక్ రిపేరింగ్‌లు చేయించుకొని వెళ్తుంటారు. వారి దగ్గర పని చేసిన పిల్లలు జిల్లా, హైదారాబాద్‌లల్లో మంచి షోరూమ్‌లలో మెకానికులుగా స్థిరపడటం గర్వంగా ఉందంటున్నారు. పట్టణంలో చాలా మంది యువకులు మెకానిక్ రంగాన్నే ఎంచుకున్నారు. ఇక్కడ పని చేసే వారికి వారియొక్క నైపుణ్యతను బట్టి వేతనాలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయితే గతంలో కంటే ఇప్పుడు మెకానిక్ రంగం శిక్షణలో కూడా కొంత ఆదాయం ఉంటుందని చెబుతున్నారు. ఎదేమైన స్వయం ఉపాధితో తమకాళ్లపై తాము నిలబడి యువతకు అవకాశాలు కల్పిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు మన కోస్గి బైక్ మెకానిక్‌లు.



కోస్గిలో బైక్ రిపేరింగ్ చేస్తున్న యువకుడు



కోస్గిలో బైక్ రిపేరింగ్ చేస్తున్న యువకుడు

● స్వయం ఉపాధితో సంతోషంగా ఉంది



గతంలో చాలా కష్టపడి మెకానిక్ నేర్చుకున్నాను. సొంతంగా దుకాణము ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. నిత్యం అనేక రాకాల ద్విచక్ర వాహనలు మా దగ్గరకు వస్తుంటాయి. వీటిని రిపేరు చేసి కస్టమర్‌కు అందించడంతో చాలా ఆనందంగా ఉంటుంది. బ్యాంకుల నుంచి మా మెకానిక్‌లకు ఋణలను అందిస్తే మరింత అభివృద్ధి చెందుతాము. **- ఫెరోజ్, కోస్గి బైక్‌మెకానిక్**

● నాతో పాటు నలుగురం బతుకుతున్నాం



బైక్ మెకానిక్ నేర్చుకొని సొంతంగా దుకాణం పెట్టుకున్నాను. నేను బతకడమే కాకుండా నలుగురికి జీవనాధారం కల్పించడం చాలా సంతోషంగా ఉంది. మా దగ్గర నేర్చుకొని పిల్లలకు మంచి అవకాశాలు రావాలన్నది నా కోరిక. **- బాలు, కోస్గి బైక్‌మెకానిక్**

● నా దగ్గర నేర్చుకున్నవారు మంచి స్థాయిలోనే..



నా దుకాణంలో పని నేర్చుకున్న వారు ఇప్పుడు హైదారాబాద్, పరిగి తదితర పెద్ద పెద్ద షోరూమ్‌ల్లో మెకానిక్‌లుగా పని చేయడం నాకు సంతోషంగా ఉంది. ఇప్పటికి నా దగ్గర పిల్లలకు పని నేర్పిస్తున్నాను. **- వేణు, కోస్గి బైక్‌మెకానిక్**

● బైక్ మెకానిక్ చేయడం సంతోషంగా ఉంది



కోస్గి పట్టణంలో బైక్ మెకానిక్ పనిచేయడం చాలా సంతోంగా ఉంది. ప్రతి రోజు ఎంతో ఆనందంగా, నూతన ఉత్సాహంతో పనిచేస్తుండటం ఆనందంగా ఉంది. ప్రతి రోజు కొత్త విషయం తెలుసుకొంటు న్నాము. నాకు తెలిసి ప్రతి పనిని నాతో పని చేసే వారికి నేర్పిస్తాను.

- రియాజ్, కోస్గి బైక్‌మెకానిక్

కోరిన కోరికలు తీర్చే అంజన్న స్వామి



ఆధ్యాత్మికం

ఆంజనేయస్వామి వారు

రంగారెడ్డిపల్లి గ్రామంలో స్వామి దేవాలయం

గండీడ్: భక్తులు కోరిన కోరికలు తీర్చే దేవుడిగా వెలుగొందుతుంది రంగారెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయం. మండల పరిధిలోని రంగారెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ నడిబొడ్డున వెలసిన ఆలయం నిత్య పూజలతో వెలుగొందుతుంది. ఆలయ సమీపంలో ఏపుగా పెరిగిన రావిచెట్టు ఉండడం వల్ల ఎప్పుడు చూసినా భక్తులు అక్కడే సేదతీరుతుంటారు. ప్రతి శనివారం, సోమవారాల్లో భక్తుల ప్రత్యేక పూజలతో కిటకిటలాడుతుంది. శ్రావణమాసం సందర్భంగా ప్రతినిత్యం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి సమయాల్లో భజన సంకీర్తనలు ఆలపిస్తున్నారు. హనుమాX జయంతి ఉత్సవాల సందర్భగా ఇక్కడ ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది.

రైస్ మిల్ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

● సి.వెంకటేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు



లీడర్ వాయిస్

పాలమూరు: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేస్తున్న రైస్ అండ్ ఆయిల్ మిల్స్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఐఎప్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సి.వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో సంఘం 23ఏళ్లక్రితం (రైస్ అండ్ ఆయిల్ మిల్ వర్కర్స్ యూనియన్- ఐఎఫ్‌టీయూ అనుబంధం) ఏర్పడి కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తోందన్నారు. మిల్ ఆపరేటర్ (మేస్త్రీ)లు పనిచేస్తున్న క్రమంలో వెలివేటర్ పైనుండి కిందపడి వెన్నెముక, చేతులు, కాళ్లు విరిగి కుటుంబాన్ని పోషించలేని స్థితి నెలకొంది. మిల్లులకు ముడిసరుకు అందించే హామాలీలు లారీల లోడింగ్, అన్‌లోడింగ్ పీస్‌రేట్ కావడంతో రోజువారిగా వందలబస్తాలు మోయడంతో 35ఏళ్లకే అరికాళ్లు, మోకాళ్ల మెడనొప్పులతో అనారోగ్యానికి గురై కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నారు. మిల్లుల్లో పనిచేస్తున్న మహిళల దినసరి కూలీలు రోజువారీగా బట్టిపైన వందలాది బస్తాలు గుమ్మరిస్తున్న క్రమంలో వచ్చే దుమ్మువల్ల టీబీ లాంటి దీర్ఘకాలిక రోగాలు, గర్భసంచి వ్యాధులు వస్తున్నాయి. భవిష్యత్తులో ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టంకోసం, వృద్ధాప్యంలో పెన్షన్ రూ.మూడువేలు తగ్గకుండా ఇవ్వాలి, నేటి ధరలకనుగుణంగా రూ.18వేల వేతనం కోసం పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం వాస్తవాలను గుర్తించి మేలు చేయటంలేదు. పోరాటంతోనే హక్కులు సాధించుకోగలుగుతాం, అందుకని కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోంది

• డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

మహబూబ్‌నగర్: తెలంగాణ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఉద్యమాలను అరెస్ట్‌లతో అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. జిల్లానుంచి ఛలో నేరెళ్ళ కార్యక్రమానికి తరలివెళుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కోత్వాల్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు కట్టా రవికిషన్ రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, షబ్బీర్‌అలీ, ఏసయ్యలు స్టేషన్ చేరుకుని ఆందోళన చేశారు. వారిని కూడా అదుపులోకి తీసుకొని పోలీసులు హన్వాడ పోలీస్‌స్టేషన్ కు తరలించారు. అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ నాయకలు హన్వాడలో తెలంగాణ ప్రభుత్వ దిష్ఠిబొమ్మను దగ్ధం చేశారు. ధన్వాడ, జడ్చర్లలోనే పార్టీశ్రేణులను పోలీసులు అరెస్ట్‌చేసి స్టేషన్ కు తరలించి మధ్యాహ్నం తరువాత వదిలిపెట్టారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి అండగా నిలబడుతుందని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కోత్వాల్ అన్నారు.

నిప్పంటుకొని నాలుగు ఎకరాల
చెరుకు తోట దగ్ధం

• మూడు లక్షల రూపాయల నష్టం



నిలుగుర్తిలో కాలిపోయిన చెరుకు తోటను దీనంగా చూస్తున్నరైతు

ఊట్కూర్ : రెండు నెలలు గడిచితే చాలు చేతికొచ్చే చెరుకు పంట తెల్లారే సరికి కాలిబూడిదైంది.. ఈ సంఘటన మండలంలోని నిలుగుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. రైతు రాజేశ్వర్‌గౌడ్ కథనం ప్రకారం మండలంలోని నిలుగుర్తి గ్రామానికి చెందిన రాజేశ్వర్‌గౌడ్ అనే రైతు తన నాలుగు ఎకరాల పొలంలో చెరుకు పంటను వేసుకున్నాడు. రోజులానే ఆదివారం కూడా పనులు ముగించుకుని సాయంత్రం పొలం నుండి ఇంటికి వచ్చి నిద్రపోయాడు. మళ్ళీ సోమవారం ఉదయం చుట్టు పక్కల రైతులు పొలంకు నిప్పంటుకుందని చెప్పగా రైతు రాజేశ్వర్‌గౌడ్ పొలం దగ్గరకు వెళ్ళి చూశారు. పంట మెత్తం పూర్తిగా కాలి బూడిదైంది. బీడి తాగి విసిరెస్తే నిప్పు అంటుకుని ఉంటుందని అనుమానిస్తు నారు. పంట బాగా పెరగడంతో అప్పులన్నీ తీరుతాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తుండగా రెక్కల కష్టం కాస్త కాలి బూడిదవుతుందయిందని రైతు రాజేశ్వర్‌గౌడ్ కన్నిరు పెట్టుకుని విలపిస్తూ చెప్పాడు. పంట నష్టపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కమలనాథుల దూకుడు

• క్షేత్ర స్థాయిలో విస్తరణకు చర్యలు
• కీలక దశలో నేడు జిల్లా కార్యవర్గ సమావేశం
• హాజరవుతున్న పార్టీ శాసనసభాపక్ష నేత కిషన్‌రెడ్డి

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

2019 ఎన్నికల్లో తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవాలన్న బీజేపీ అధినేత అమిత్ షా వ్యూహాలకనుగుణంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ పార్టీ దూకుడు పెంచింది. జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలతో పాటు వివిధ మోర్చాల్లో బాధ్యతల్లో ఉన్నవారు, జిల్లా పార్టీ కార్యవర్గం ఈదిశగా విస్తృతస్థాయి ప్రణాళికను అమలు చేస్తూ ప్రజల్లోకి వెళుతున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మోదీ పాలనకు పాజిటివ్ ప్రచారం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో అధికార పార్టీ ఆపరేషన్ ఆకర్ష్‌తో చెప్పుకోదగ్గ నష్టం వాటిల్లుతున్నా, దాన్ని అధిగమించేందుకు కొత్తతరాన్ని, వేరేపార్టీల్లో ఉన్న క్షేత్రస్థాయి నాయకులను పార్టీలో చేర్చుకుంటూ ఆలోటుని పూడ్చే ప్రయత్నాలు చేపడుతున్నారు. అధిష్టానం మెప్పు పొంది, వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని దక్కించుకునేందుకు ఆయా స్థాయిల నాయకులు ఎవరికి వారు పార్టీలో పట్టుపెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో అంతర్గత కుమ్ములాటలతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులున్నప్పటికీ దాన్ని అధిగమించేందుకు అధిష్టానమే రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

• నిరంతర కార్యక్రమాలు

ఆది నుంచి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి పట్టుందని భావిస్తున్న జిల్లాలో సంస్థాగతంగా మరింత బలపడేందుకు ఇటీవల ఆ పార్టీ కార్యాచరణ అమలు చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ఆధారం చేసుకొని ప్రజల్లోకి చొచ్చుకెళ్లడంతో పాటు, పార్టీని తిరుగులేనిశక్తిగా మార్చాలనే అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలో కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కేంద్రమంత్రులు, జాతీయ స్థాయి నాయకులు జిల్లాలో తరచూ పర్యటిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తుండగా, అదే స్ఫూర్తితో జిల్లాలోని నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేస్తూ ధర్నాలు, ఆందోళనలు చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పార్టీ ఆదేశానుసారం బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంపూర్ణంగా సంస్థాగత నిర్మాణం చేపట్టారు. జిల్లాలోని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల, మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల్లోని అన్నిస్థాయిల్లో పార్టీ నిర్మాణం జరిపారు. చురుకైన కార్యకర్తలు, నాయకులను ఆయా పదవుల్లో నియమించి పార్టీ విస్తృతికి వినియోగించుకుంటున్నారు. ఇప్పటికే ఉన్న నాయకగణంతో పాటు, కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తుండడం జిల్లాలో పార్టీ అభివృద్ధికి అమలు చేస్తున్న వ్యూహాన్ని తెలియజేస్తోంది.

• ఆపరేషన్ ను అధిగమించేందుకు ప్రయత్నాలు

జిల్లాలోని మహబూబ్‌నగర్, నారాయణపేట మున్సిపాలిటీల్లో బీజేపీ బలంగా ఉన్నదనే సంకేతాల నేపథ్యంలో ఈ రెండు పట్టణాల్లో టీఆర్ఎస్ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. నారాయణపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ తో పాటు మరో కౌన్సిలర్‌ను పార్టీలో చేర్చుకుంది. మహబూబ్‌నగర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ తో పాటు మరో ముగ్గురు కౌన్సిలర్లను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఈ రెండు సంఘటనలు జిల్లాలో పార్టీకి గట్టి ఎదురుదెబ్బగా భావించిన అధిష్టానం నష్టనివారణ చర్యలపై జిల్లా పార్టీకి దిశానిర్దేశం చేసింది. ఈ నేపథ్యంలో ఈ రెండు మున్సిపాల్టీల్లో పార్టీలో ఆయా వార్డుల్లో యువకులను, కొత్తవారిని, గతంలో వేరే పార్టీల్లో క్రియాశీలకంగా పనిచేసిన వారిని పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఇతర గ్రామీణ నియోజకవర్గాల్లోనూ గ్రామ, మండల స్థాయిల్లో పట్టున్న నాయకులను గుర్తించి పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు, వీలైనచోట్ల చేర్చుకుంటున్నారు. మొత్తంమీద వచ్చే ఎన్నికల నాటికి జిల్లాలో పార్టీని బలమైన శక్తిగా నిలిపేందుకు బీజేపీ నాయకగణం జిల్లాలో పనిచేస్తోంది.

• పోటీతత్వంతో పెరిగిన కార్యక్రమాలు

పార్టీ కార్యక్రమాల్లో వేగం పెరగడం, రాష్ట్రంలో పార్టీపై అధిష్ఠానం దృష్టి సారించిన నేపథ్యంలో జిల్లాలో వచ్చే ఎన్నికల్లో పోటీచేసేందుకు నాయకుల మధ్య పోటీ పెరిగింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీచేసేందుకు నాయకులు ఎవరికి వారు చాపకిందనీరులా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకోవడంతో పాటు, ఇటు క్యాడర్‌లో బలం పెంచుకోవడం, ఆయా నియోజకవర్గాల్లో జనానికి టచ్ లో ఉండడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో పార్టీ బలంగా ఉన్నదని భావిస్తున్న మూడు నియోజకవర్గాల్లో రెండు చోట్ల ఈ పోటీ తీవ్రంగా ఉన్నది. జిల్లా కేంద్రంలోని స్థానం కోసం పార్టీలో ఇప్పటికే బాధ్యతల్లో ఉన్న నాయకులతో పాటు ఒకరిద్దరు కొత్తవారు కూడా ఈ నియోజకవర్గంపై కన్నేసి పార్టీ అధిష్ఠానానికి టచ్ లో ఉంటూ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారని పార్టీ శ్రేణుల్లో ప్రచారం సాగుతోంది. మొత్తంగా జిల్లాలో వచ్చే ఎన్నికల్లో సత్తాచాటడం కోసం పార్టీ నేతలు తలమునకలవుతుండడం జిల్లా పార్టీలో ఇటీవల వచ్చిన మార్పునకు సంకేతంగా కార్యకర్తలు చెబుతున్నారు.

• కీలకదశలో నేడు జిల్లా కార్యవర్గ సమావేశం

పార్టీ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఫిరాయింపులు, పార్టీలో అంతర్గత కుమ్ములాటలను అధిగమిస్తూ, అధిష్టానం ఆదేశాలకనుగుణంగా జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో మంగళవారం జరగనున్న పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం కీలకంగా మారనుంది. ఈ సమావేశానికి పార్టీ శాసనసభాపక్షనేత కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ సమావేశంలో జిల్లాలో పార్టీని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కార్యవర్గానికి దిశానిర్దేశం చేసే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లాలో పార్టీ నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, జిల్లాలో చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాలు, జిల్లా కేంద్రంగా పార్టీకి ఊపునిచ్చేలా ప్రత్యేక కార్యాచరణ, పార్టీ అంతర్గత విభేదాలకు స్వస్తి చెప్పాల్సిన తీరుపైన కూడా జిల్లా కార్యవర్గంలో చర్చించాలనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

దొంగ పోలీస్

• నేను పోలీస్‌ను అని ప్రచారం
• పలు మండలాల్లో నిరుద్యోగులతో డబ్బుల వసూలు
• పోలీసు ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకుడి మోసం
• న్యాయం కోసం బాధితులు ఫిర్యాదులు

నవాబ్‌పేట: నేను పోలీసునని, డీజీ కార్యాలయ అధికారులతో మంచి సంబంధాలు ఉన్నాయని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఏడాది క్రితం ఇతను పోలీసు డ్రస్ వేసుకొని తిరగడంతో పోలీసే అనుకొని అతని మాటలు నమ్మి పలువురు ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చారు. చివరకు ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు ఆ వ్యక్తి చుట్టూ తిరిగినా తప్పించుకు తిరుగుతుండడంతో అతను పోలీసు కాదు. ఒక్కొక్కరి దగ్గర రూ. 60వేలనుంచి - లక్ష వరకు వసూలు చేశాడు. తీరా ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు సదరు వ్యక్తి చుట్టూ తిరిగినా ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో చివరకు మోసపోయామని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించారు. సోమవారం నవాబ్‌పేట మండల పరిధిలోని ఆర్సీపూర్‌కు చెందిన వెంకటేశ్వర్లుతో పాటు మరికొందరు పోలీసులను ఆశ్రయించారు. మండలంలోని ఆర్సీపూర్ గ్రామానికి చెందిన హన్మంతు అనే వ్యక్తి కానిస్టేబుల్‌గా పరిచయం చేసుకొని నిరుద్యోగ యువకులతో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. తనకు డీజీ కార్యాలయ అధికారులతో పరిచయాలు ఉన్నాయని, కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మండలంతో పాటు రాజాపూర్, బాల్‌నగర్ మండలాలకు చెందిన వ్యక్తుల వద్ద కూడా డబ్బులు వసూలు చేశాడు. ఇందుకు సంబంధించి పలువురికి నకిలీ ఉత్తర్వు పత్రాలు కూడా అందజేశాడు. సదరు వ్యక్తిని నిలదీయగా అతను స్పందించకపోవడంతో సోమవారం నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై బాధితులను తీసుకొని ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి జరిగిన ఉదంతాన్ని వివరించాడు. దీనిపై పోలీసులు సమగ్రంగ విచారణ జరిపించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.


పాఠశాలలో డిజిటల్ పాఠాలను వీక్షిస్తున్న విద్యార్థులు

డిజిటల్ పాఠాలతో.. విద్యార్థులకు మేలు

గండీడ్ : పాఠశాలల్లో డిజిటల్ పాఠాలను ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులు ఎంతో పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని పీఆర్‌టీయూ సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంచెనX పల్లి గ్రామ పాఠశాలలో సోమవారం ఆయన డిజిటల్ పాఠాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ పాఠాలతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొంది వారు విద్యావృత్తిలో ముందుకు సాగుతారన్నారు. ఇలాంటి పాఠాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా తమవంతుగా విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని కోరారు. కార్యక్రమంలో హెచX ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జట్టు ఘన విజయం

- రాణించిన ఆల్‌రౌండర్ ఖయ్యూం
- ఇన్నింగ్స్ తేడాతో ఆదిలాబాద్ పరాజయం
- జట్టును ఆదుకోని శ్రావణ్ మెరుపు బ్యాటింగ్
- ముగిసిన హెచX సీఏ అండర్-23 లీగ్ మ్యాచX


జిల్లా జట్టు సభ్యులతో ఎండీసీఏ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు : పాలమూరు క్రికెట్ క్రీడాకారులు ఆదిలాబాద్ జట్టుపై ఘన విజయం సాధించారు. జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ క్రికెట్ మైదానంలో జరిగిన హెచX సీఏ అండర్-23 టూడేస్ లీగ్ మ్యాచX లో జిల్లా జట్టు ఇన్నింగ్స్ 3 పరుగులతో విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 94/2తో సోమవారం ఇన్నింగ్స్ ప్రారంభించిన పాలమూరు బ్యాట్స్‌మెన్లు దాటిగా ఆడారు. ఆల్‌రౌండర్ ఖయ్యూం ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతను 83 బంతుల్లో 83 పరుగులు(7 ఫోర్లు) చేయగా, రాకేష్‌యాదవ్ 96 బంతుల్లో 51 పరుగుల(8 ఫోర్లు)తో రాణించాడు. చివర్లో రహీం వేగంగా 22 పరుగులు చేయడంతో జిల్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 240 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్ ప్రారంభించిన అదిలాబాద్ జట్టు 38.4 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ జట్టు బ్యాట్స్‌మెనX శ్రావణ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఓటమి నుంచి తప్పించలేకపోయాడు. అతను 81 బంతుల్లో 94 పరుగులు(12 ఫోర్లు) చేసి తృటిలో సెంచరీ మిస్ చేసుకోగా, రోహనX అలీ 30 పరుగులతో రాణించాడు. జిల్లా బౌలర్లలో ఖయ్యూం 4, శ్రీను 2వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

జిల్లా జట్టుకు ఎండీసీఏ అభినందనలు..

అండర్-23 లీగ్ మ్యాచX లో విజయం సాధించిన జిల్లా జట్టు సభ్యులను మహబూబ్‌నగర్ డ్రిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషనX ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ నూతన మైదానంలో నిర్వహించిన తొలి మ్యాచX ను జిల్లా జట్టు గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో జిల్లా క్రికెట్ జట్లకు మంచి గుర్తింపు ఉందన్నారు. త్వరలో నిర్వహించనున్న మరిన్ని లీగ్ మ్యాచుల్లో జిల్లా జట్టు ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎండీసీఏ కోశాధికారి ఉదేశX యాదవ్, కోచX లు గోపాలకృష్ణ, అబ్దుల్లా, మన్నానX , సీనియర్ క్రీడాకారులు ముఖ్తార్, అబిద్‌అలీ పాల్గొన్నారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుతX ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

'వీఆర్వోలను కించపరచడం తగదు'

గండీడ్ : జిల్లా సంయుక్త పాలనాధికారి గ్రామసభలో వీఆర్‌ఓపై చేయి చేసుకోవడం తగదని ఆ సంఘం మండల అధ్యక్షుడు నగేష్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌లు అన్నారు. దర్మాపూర్‌లో గ్రామ రెవెన్యూ అధికారి మహ్మద్‌పాషాపై జేసీ చేయి చేసుకోవడానికి నిరసనగా సోమవారం వీఆర్‌ఓలు స్థానికంగా నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ రాంకోటికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో కూడా వీఆర్‌ఓలు వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందులకు గురై విధులు నిర్వహిస్తూ వస్తున్నా ఏదో కొన్ని తప్పిదాలు జరగడం వల్ల ఉన్నతాధికారులు ఏకంగా చేయి చేసుకోవడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటిది తిరిగి పునరావృతం కాకూడదన్నారు. వృత్తి పరంగా ఉన్నత స్థాయి అధికారులు ఏ ఆదేశాలు ఇచ్చినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మోనిబాబు, రాజు, యాదిలాల్, ఆశన్న, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగం, సుదర్శనX పాల్గొన్నారు.

రేపు జిల్లా అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ క్రీడలు : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా అండర్-14, 16, 18, 20 విభాగాల్లో అథ్లెటిక్ పోటీలకు సంబంధించి ఈ నెల 2న ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషనX ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9849706360, 9440656162 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలు

హన్వాడ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో కొనగట్టుపల్లి మాజీ సర్పంచX వేణు, బొక్క రాములు, వెంకటయ్య, అంజనేయులు, మహేందర్, ఆర్.అంజనేయులు, ఖాషీనాథ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

అంబటోనిపల్లి (హన్వాడ) : మండలంలోని అంబటోనిపల్లి, కొనగట్టుపల్లి గ్రామాల్లో వర్షాలు లేక ఎండిపోతున్న పంటలను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు ఎండుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అన్నదాతలను ఆదుకోవడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఇప్పటికే తీసుకున్న అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్న రైతులకు రుణ మాఫీ కూడ సక్రమంగా అందలేదని మండిపడ్డారు. వర్షాలు లేని కారణంగా ఇబ్బందుల్లో ఉన్న రైతుల కోసం బ్యాంకులు మళ్లీ రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట షబ్బీర్ హుస్సేనX , లక్ష్మణ్ తదితరులున్నారు.

బుద్దారంలో వరుణ దేవుడి కోసం పూజలు

బుద్దారం (హన్వాడ) : మండలంలోని బుద్దారం గ్రామంలోని శివాలయంలో సోమవారం వరుణదేవుడి కరుణ కోసం పూజలు నిర్వహించారు. వర్షాలు కురిపించి మమ్మల్ని ఆదుకోవాలని గ్రామస్థులు ఈ సందర్భంగా వేడుకున్నారు. అనంతరం జలాభిషేకం, పాలాభిషేకం చేశారు. మహిళలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుందాం'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నటరాజ్

ఇబ్రహీంబాద్ (హన్వాడ) : నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుందామని ఎంపీడీఓ నటరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంబాద్‌లో హరితహారంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచX కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అంజనేయులు, ఎంపీడీఓ నటరాజ్, తహసీల్దార్ జ్యోతి మాట్లాడారు. హరితహారంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలను నాటుకోవాలని సూచించారు. ఇబ్రహీంబాద్ గ్రామంలో అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ హైమావతి తదితరుల్గున్నారు.

గండీడ్‌లో నేడు హరితహారం

గండీడ్ : మండల కేంద్రంలో మంగళవారం హరితహారం కార్యక్రమాన్ని భారీ స్థాయిలో చేపట్టనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీవెంకట్‌లు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి హాజరు కానున్నారన్నారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నామని, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

రుబెల్లా వ్యాక్సినX పై ఆర్ఎంపీలకు అవగాహన

హన్వాడ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రుబెల్లా టీకాపై పీహెచX సీ డాక్టర్ శ్రీవాణి ఆర్ఎంపీ వైద్యులకు అవగాహన కల్పించారు. ఆగస్టు 17న ఈ టీకాను దేశవ్యాప్తంగా 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఇచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు. గ్రామాల్లో ప్రజలకు ఆర్ఎంపీలు దీనిపై అవగాహన కల్పించేందుకే ముందుకు వివరిస్తున్నామన్నారు. వారం రోజుల పాటు టీకా వేసే కార్యక్రమం ఉంటుందని, అప్పటి వరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంఓ వెంకటేశ్వరచారి, సూపర్‌వైజర్ చంద్రశేఖర్, ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీవాణి

హైదరాబాద్‌కు తరలిన రజక సంఘం నాయకులు


హైదరాబాద్‌కు వెళ్తున్న రజక సంఘం నాయకులు

గండీడ్ : ప్రభుత్వం రజకుల కోసం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో స్టాల్‌ను ఏర్పాటు చేయగా, సోమవారం మండలం నుంచి రజక సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రజకుల కోసం ప్రత్యేక కృషి చేస్తూ వారికి కావాల్సిన నూతన పరికరాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో రజకులు దోబీఘాట్‌లు కాకుండా నూతన మిషన్లను ఆయా కంపెనీల వారిచే రవీంద్రభారతిలో ప్రదర్శించారు. వీటిని చూసేందుకు వారు వెళ్లారు. దీంతోపాటు రజకుల కుటుంబాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కూడా కేటాయించాలని వారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు టి.రాములు, బాలరాజు, నర్సింహులు, లక్ష్మీనారాయణ, సభ్యులు ఆంజనేయులు, రాములు, వెంకటయ్య, దీపక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నవీన్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

-ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

షాద్‌నగర్ అర్బన్: నందిగామ మండలం పరిధిలోని మొదళ్లగూడ గ్రామానికి చెందిన సిద్దేశ్వర్‌పై దాడికి కారకుడైన కొత్తూర్ జడ్పీటీసీ సభ్యుడు, ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జడ్పీ వైస్‌చైర్మన్ నాగర్‌కుంట నవీన్ కుమార్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని సోమవారం ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో కృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. అక్కడినుంచి ముఖ్యకూడలిలో మానవహారం నిర్వహించారు. అక్కడినుంచి ర్యాలీగా ఏసీపీ కార్యాలయానికి వెళ్లి ఏసీపీకి ఫిర్యాదు చేశారు.

సినిమా గైడ్

వెంకటరమణ: దండుపాళ్యం
దేవి : గౌతమ్ నంద
రాఘవేంద్ర : వాసుకి
శ్రీనివాస : ఫిదా

ఎంపీడీఓల ఫోన్‌నెంబర్లు

జడ్చర్ల	8008901011
మిడ్జిల్	8008901022
బాలానగర్	8008901006
నవాబ్‌పేట	8008901023

అమ్మో చిరుత..

● శంకరాయపల్లి పరిసర ప్రాంతాల్లో సంచారం
● ఆందోళనలో గ్రామస్థులు

జడ్చర్ల : మండలంలోని శంకరాయపల్లి గ్రామ సమీపంలో ఓ చిరుతపులి కలకలం రేపింది. జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే ప్రధానరహదారిలోని శంకరాయపల్లితండాకు వెళ్లే దారిలో ఉన్న జడ్చర్లకు చెందిన కొంగళిజంగయ్య మామిడితోటలో ఉంది. ఆదివారం రాత్రి ఆయన పొలంలో ఏర్పాటు చేసిన ఫారంపాండ్ అడుగుభాగంలో ఏర్పాటు చేసిన నల్లటి కవర్‌ను చిరుతపులి చించినట్లు ఆనవాళ్లఉన్నాయి. ఈ సమయంలో మామిడితోటలో ఎవరూ లేకపోవడం, పశువులు సైతం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా చిరుతుపల్లి సంచరించిన విషయం తెలుసుకున్న సమీప గ్రామస్థులు భయందోళన చెందుతున్నారు. గత సంవత్సరం వేసవిలో మహబూబ్‌నగర్ వైపు వెళ్లే దారిలోని కొత్తతండా సమీపంలో ఉన్న చలమలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఓ జింకను వేటాడి చంపిన సంఘటన నెలకొంది. గత సంవత్సరం, ప్రస్తుతం జరిగిన సంఘటన దృష్ట్యా సంచరిస్తున్న పులిని పట్టుకుని, గ్రామస్థులను భయాందోళనల నుంచి విముక్తి కల్పించాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఫారంపాండ్ కవరును పరిశీలిస్తున్న తోట యజమాని, (ఇన్‌సెట్) చిరుత కాలిగుర్తులు

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

మిడ్జిల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధిస్తున్న గణితం ఉపాధ్యాయుడు రాములుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రోనాల్డ్‌రోస్‌కు మండల అఖిలపక్ష పార్టీల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, అఖిలపక్ష పార్టీల నాయకులు సంపత్‌కుమార్, గౌస్, భాస్కర్, ఎడ్ల శంకర్, గోపాల్ ఉన్నారు.

మిడ్జిల్‌లో డీఎస్పీ విచారణ

మిడ్జిల్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న విద్యార్థిపై స్థానిక ఎస్సై సైదులు చేయిచేసుకున్నాడని ఈ విషయంపై జిల్లా ఎస్పీ రేమారాజేశ్వరికి ఇటీవల విద్యార్థితో పాటు కొందరు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్ మండల కేంద్రంలో విచారణ చేపట్టారు.

ఎస్‌ఐ ఆరోపణలు సరికాదు

అఖిలపక్ష పార్టీల నాయకులు

మిడ్జిల్ : మండల ఎస్సై సైదులుపై కొందరు చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని అఖిల పక్షపార్టీల నాయకులు టైగర్ జంగయ్య, సంపత్‌కుమార్, రాజేశ్వర్, అల్వాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతిలతో పాటు పలువురు నాయకులు అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడారు. చట్ట ప్రకారం పనిచేసిన అధికారిపై ఇలా లేనిపోని ఫిర్యాదు చేయడం మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, నాయకులు గౌస్, భీంరాజ్, లాలు, శంకర్, సాయిలులతో పాటు తదితరులు ఉన్నారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

నవాబ్‌పేట: ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ శ్రీనివాసులు కోరారు. సోమవారం మండల పరిధిలోని కాకర్లపాడ్ గ్రామంలో నిర్వహించిన హరితహారంలో పాల్గొని మొక్కల పెంపకం, వాటి అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగమ్మ, ఎంపీటీసీ కమలమ్మ, నాయకులు, బాలయ్య, సంజీవరెడ్డి, గోపాల్, మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ భాగ్ కన్వీనర్‌గా సుదర్శన్

జడ్చర్ల : ఏబీవీపీ భాగ్ కన్వీనర్‌గా జడ్చర్లకు చెందిన సుదర్శన్‌ను నియమించారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జిల్లా సమావేశంలో జిల్లా సంఘటన కార్యదర్శి అనిల్, జిల్లా కన్వీనర్ శ్రీధర్, జిల్లా కోకన్వీనర్ శ్రీనాథ్‌లు ప్రకటించి నియామకపత్రాన్ని అందజేశారు. నగరకార్యదర్శి నుంచి భాగ్‌కన్వీనర్‌గా నియమించడం పట్ల పట్టణ ఏబీవీపీ సభ్యులు జానకిరాములుగౌడ్, శివ, తేజ, హేమంత్, మహేష్, అజయ్, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నిర్బంధాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

బాలానగర్ : లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను సిరిసిల్లకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా నిర్బంధించడాన్ని నిరసిస్తూ బాలానగర్ మండలకేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొంత సేపు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నందీశ్వర్, శంకర్‌నాయక్, భాస్కర్ నాయక్, లక్ష్మణ్, లీల్యానాయక్ పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీర్చండి

● అఖిలపక్షం నాయకుల ధర్నా

నవాబ్‌పేట: మండలకేంద్రంలోని 1,2,3 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు అధికారులు, స్థానిక సర్పంచ్ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు కొల్లి నర్సింహా, బాలస్వామి, రవీందర్, రాజేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొర్రతండాను పంచాయతీగా గుర్తించండి

రాజాపూర్: దొండ్లపల్లి గ్రామ పంచాయతీలోని రాఘవపూర్ గ్రామ పరిధిలోని కొర్రతండా, బర్లితండా, హన్మన్లతండాలను పంచాయతీలుగా గుర్తించాలని ఆ తండాల ప్రజలు సోమవారం ఎంపీడీఓను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హఖీరామ్, తదితరులు ఉన్నారు.

'ఉదండాపూర్' బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి

టీజేఏసీ జిల్లా చైర్మన్ రాజేందర్‌రెడ్డి

జడ్చర్ల : ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలిచేందుకు అఖిలపక్షం నాయకులు ఉదండాపూర్ నిర్వాసితులతో కలిసి సోమవారం సమావేశం అయ్యారు. జడ్చర్ల ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, జేఏసీ జిల్లా చైర్మన్ రాజేందర్ రెడ్డి, కన్వీనర్ ప్రభాకర్, సీపీఎం నాయకులు దీప్లానాయక్, జగన్, బీజేపీ నాయకులు పాలాది రాంమోహన్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు మాలిక్ షాకీర్, అశోక్‌యాదవ్, నిత్యానందం, బాలవర్ధన్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రేణుక, గోప్లాపూర్‌యాదయ్య, నిర్వాసితుల జేఏసీ కన్వీనర్ రాంప్రసాద్, సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్‌లో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలనే అంశంతో పాటు పలు అంశాలపై చర్చించామన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 17టీఎంసీల నుంచి 8 టీఎంసీలకు తగ్గించాలని కోరారు. ఈ నెల 2నుంచి కార్యాచరణ చేపట్టేందుకు మళ్లీ సమావేశం అవుతామని చెప్పారు.

ఘనంగా గిరిజన విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం

జడ్చర్ల : గిరిజన విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పారామెడికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం పతాకాన్ని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమేశ్ నాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై సంఘం నిరంతరం పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు లోకేశ్‌నాయక్, గోపాల్‌నాయక్, ప్రేమ్‌చంద్, లక్ష్మణ్‌నాయక్, రాజునాయక్, శారద, సరిత, లలిత, లక్ష్మీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

జడ్చర్ల : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేదీక్షలు సోమవారం కొనసాగాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వినోద్ అధ్యక్షతన ఈ రిలేదీక్షలను 6వ రోజు కొనసాగిస్తున్నారు. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భీంరాజ్, పోలేపల్లియాదయ్య, గొల్లపల్లి యాదయ్య, రవీందర్‌రెడ్డి, నర్సిహ్మాయాదవ్, శ్రీశైలం, రవి, శివ, రఘు, జితేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదికి నీటి విడుదలతో ఆనందం

మాగనూర్/కృష్ణా: ఎగువ కర్ణాటక నుంచి దిగువ కృష్ణానదికి ఆదివారం రాత్రి నీరు రావడంతో నది తీర ప్రాంతరైతులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నది తీరాన ఉన్న ఎత్తిపోతల పథకాలతో పాటు ప్రయివేటు మోటర్లతో ఖరీఫ్‌లో వేసుకున్న వరి పంటలకు సాగునీరు అందుతుందని ఎత్తిపోతల సంఘాల సభ్యులు తెలిపారు. వారంరోజుల క్రితం నదిలో నీరు లేకపోవడంతో ఎత్తిపోతల పథకాల కింద, ప్రయివేటుగా సాగు చేస్తున్న వరి పంటలు ఎండిపోయే తరుణంలో నదికి నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు

మిడ్జిల్ : రెవెన్యూ రికార్డుల పరిశీలనకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలను నిర్వహిస్తామని తహసీల్దార్ పాండునాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాలవారీగా సభలు నిర్వహించి గ్రామంలోని రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సరిచేసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. మొదట మంగళవారం భైరంపల్లి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

ఆర్సీపూర్‌లో భగీరథ పనులు ప్రారంభం

నవాబ్‌పేట: మండల పరిధిలోని రేకుల చౌడాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం ఎంపీపీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మతో కలిసి మిషన్ భగీరథ, వాటర్ ట్యాంక్‌నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ పథకం ప్రారంభించిందని ఇది పూర్తిఅయితే తాగునీటి కష్టాలు ఉండవన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు అమానుషం

● పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్‌అక్తర్

నవాబ్‌పేట: ప్రజలకు న్యాయమైన పాలన అందించి వారి సంక్షేమానికి కట్టుబడాల్సిన ప్రభుత్వం ఎదురు తిరిగిన పార్టీ నాయకులపై దాడి చేయించడం తగదని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అక్తర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో జరిగిన దళితులపై దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగసభకు అనుమతి కోరితే అనుమతి ఇవ్వకుండా అరెస్టులు చేయడం తగదన్నారు.

ఆటోలో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

జడ్చర్ల : కొత్తబస్టాండు సమీపంలో ఆటోలో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి(55) అక్కడికక్కడే మృతిచెందాడు. జడ్చర్ల సీఐ గంగాధర్ తెలిపిన వివరాల మేరకు... భూత్పూర్ నుంచి జడ్చర్లకు ఆటోలో వస్తుండగా కొత్తబస్టాండు సమీపంలో ఈ సంఘటన జరిగినట్లు సీఐ వివరించారు.

బాదేపల్లి సీలింగ్ భూముల వివరాలివ్వండి

జడ్చర్ల : బాదేపల్లి పరిధిలోని సీలింగ్ భూముల వివరాలను తెలుపాలంటూ సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో ఎంపీటీసీ బాలవర్ధన్‌గౌడ్ వినతి అందజేశారు. భూముల వివరాలు, సర్వే నంబర్లు, ప్రస్తుతం ఆ భూములను ఎవరికి కేటాయించారో వివరాలివ్వాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగి ప్రజాభిమానం చూరగొనాలి

● ఎంపీపీ శ్రీనివాస్

నవాబ్‌పేట: ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు ప్రజల అభిమానం చూరగొనాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పని చేసే సూపరింటెండెంట్ సంధ్యారాణి పదవీ విరమణలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ వీరప్ప, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఈఓఆర్డీ శారద పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవాబ్‌పేట: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై వెంటనే సమస్య పరిష్కరించాలని ఎంపీడీఓ సాయిలక్ష్మి అన్నారు. సోమవారం కొండాపూర్‌లో నిర్వహించిన పల్లెవికాసంలో పాల్గొని స్థానిక సమస్యలను సర్పంచ్ బొజ్జమ్మ, మాజీ సర్పంచ్ యాదయ్యలను అడిగి తెలుసుకున్నారు.

పర్మినెంట్ ఉద్యోగులుగా నియామకం

భూత్పూర్: మండలంలోని నాలుగు విద్యుతX సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లుగా, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న 16 మంది కార్మికులకు ప్రభుత్వం పర్మినెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సందర్భంగా సోమవారం విద్యుతX శాఖ భూత్పూర్ ఏఈ నరెందర్‌గౌడ్ వారికి నియామక పత్రాలను అందించారు.

ప్రజావాణికి మూడు దరఖాస్తులు



భూత్పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

దేవరకద్ర: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ చెన్నకిష్టన్న తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మండలంలోని 7వ వార్డులో తాగునీటి ఇబ్బంది ఉందని, 13వ వార్డులో విద్యుతX స్తంభం లేకపోవడంతో విద్యుతX వైర్లు వేలాడబడుతున్నాయని, అదే విధంగా దేవరకద్ర అంతర్జాతీయ రహదారికి బీటీరోడ్డు లేకపోవడంతో దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారస్థులు దరఖాస్తు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ మూడు సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఎనిమిది...

మండల పరిషతX కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి సరోజినిదేవి, తహసిల్దార్ జ్యోతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 8 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరి దరఖాస్తులను ప్రత్యేక అధికారి సరోజినిదేవి పరిశీలించి విచారణ నిమిత్తం సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి'

దేవరకద్ర: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవల్సిన పరిస్థితి నెలకొన్నది. కొంత మంది విద్యార్థులు డిగ్రీకళాశాల లేక పోవడంతో చదువులను మధ్యలోనే ఆపివేస్తున్నారని అన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. కళాశాలను ఏర్పాటు చేయకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు బాలు, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

'అంకితభావంతో పని చేయాలి'

దేవరకద్ర: సమాజంలో ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కూడా అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ ఈవీగోపాల్, మార్కెట్ చైర్మెనX జెట్టి నర్సింహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మార్కెట్‌యార్డ్‌లో కార్యదర్శిగా పనిచేస్తున్న మైనొద్దినX పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్కెట్‌యార్డ్‌లో మైనొద్దినX రైతుల కోసం ఎన్నో సేవలను అందించారు. మార్కెట్‌యార్డ్‌లో ఆయన గత మూడు సంవత్సరాల నుంచి విధులను నిర్వహిస్తున్నారు. మార్కెట్‌యార్డ్‌లోని వ్యాపారస్థులు ఆయనకు శాలువలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో జేడీఎం రవికుమార్, శ్రీధర్, డీఎంఓ బాలమణి, పుష్ప, రిటైర్డ్ ఉద్యోగస్థులు, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, అంజనX కుమార్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

'భూ రికార్డుల సవరణకు సహకరించండి'

ముసాపేట: రైతులు భూ రికార్డుల సవరణకు సహకరించాలని ముసాపేట డిప్యూటీ తహసీల్దార్ కార్తీక్ కోరారు. సోమవారం మండలంలోని తుంకినీపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రైతులు తమ భూ రికార్డులను సరి చేసుకోవాలని భూములకు సంబంధించిన వివరాలను తమకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచX లక్ష్మమ్మ, మాజీ సర్పంచX బుచ్చన్నగౌడ్, వీఆర్‌ఓ కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారతX పై విద్యార్థులకు అవగాహన

అడ్డాకుల: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎల్ఆండ్‌టీ సిబ్బంది స్వచ్ఛభారతX కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. స్వచ్ఛభారతX కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు కర పత్రాలను పంపిణీ చేశారు.

గొంతు తడిపినోళ్ల గోస

- ఏడాదిన్నర నుంచి ఎదురుచూపులు
- రూ. 50 లక్షలకు పైగా బకాయిలు
- ఆందోళనలో నీళ్లు సరఫరా చేసిన వారు
- ఒత్తిడిలో సర్పంచులు



వేసవిలో ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్న దృశ్యం (ఫైల్)

అడ్డాకుల: అది 2016 సంవత్సరం. ఆ ఏడాది వేసవిలో ఎండలు మండాయి. అంతకు ముందు వర్షాకాలంలో ఆశించిన వర్షాలు కురియలేదు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. అధికారులు తాగునీటి ఎద్దడిని తీర్చడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. గ్రామాలకు దగ్గరగా ఉన్న బోరు బావులను లీజుకు తీసుకున్నారు. అవి లేనిచోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు. బోర్ల యజమానులకు నెల చొప్పున ట్రాక్టర్ల యజమానులకు ట్యాంకర్ చొప్పున ధర నిర్ణయించి ప్రజల గొంతు తడిపారు. ఇంత వరకు బాగానే ఉంది కానీ నాడు అలా ప్రజల గొంతు తడిపేందుకు నీరందించిన రైతులు ట్రాక్టర్ యజమానుల గోస ఎవరూ పట్టించుకోవడంలేదు. వేసవిలో నీటి ఎద్దడి తీర్చిన బోర్ల యజమానులు, ట్రాక్టర్ల యజమానులు బిల్లులు ఇవ్వాలని మండల కార్యాలయాల చుట్టు తిరిగి అలిసిపోయారు. దీంతో అప్పట్లో యజమానులతో మాట్లాడి ఒప్పందం కుదిర్చిన సర్పంచులు నేడు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. సొంతంగా డిజిల్ పోసి ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తే ఎడాదిన్నర దాటినా బిల్లులు ఇవ్వడం లేదని డిజిల్ కోసం తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేకపోతున్నామని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు.

ఉమ్మడి మండలంలో రూ. 50 లక్షలకు పైనే

వేసవిలో తాగునీరు అందించిన వారికి ఉమ్మడి మండలంలో రూ.50 లక్షల పైగా డబ్బులు ఇవ్వాల్సి ఉంది. గ్రామ పంచాయతీలకు వచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ నిధులను సంబందిత యజమానులకు ఇవ్వనున్నారు. కానీ ఇప్పటి వరకు ఆ గ్రాంటు మంజూరు కాకపోవడంతో సర్పంచX లు, యజమానులు ఆందోళన చెందుతున్నారు.

గ్రాంటు విడుదల కాకపోవడం వల్లే



ప్రభుత్వం ఇంకా గ్రాంటు విడుదల చేయలేదు. కొన్ని బిల్లులు చేసి పంపాం. మరికొన్ని ప్రొసిడింగ్ దశలోనే ఉన్నాయి. గ్రాంటు విడుదల అయితే బిల్లులు చేసి పంపుతాం.

- ప్రదీప్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

సీఎం దిష్టిబొమ్మ దహనం

- భూత్పూర్, సీసీకుంటలో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో

భూత్పూర్: కాంగ్రెస్ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం పార్టీ సీనియర్ నాయకుడు బాలవర్ధనX రెడ్డి సమక్షంలో రాస్తారోకో, ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు బాలవర్ధనX రెడ్డి మాట్లాడుతూ నేరెళ్ల ఘటన బాధితులకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంటే ప్రభుత్వం పోలీసు బలగాలతో అడ్డుకుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధనX గౌడ్, అబ్బుబాకర్, పాలరాములు, శ్రీను, ఎం.డి.ఫసీయొద్దినX, సర్పంచు కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో.. సిరిసిల్లాలో దళితులపై దాడులకు నిరసగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి స్థానిక బస్టాండ్ కూడలీలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. కొండన్న, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, గోపాల్, ఎల్ఐసీ మహమూద్, అక్బర్, వెంకటన్న పాల్గొన్నారు.



భూత్పూర్‌లో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సీసీకుంటలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

బట్టి చదువులతో భవిష్యత్తు ఉండదు

- డీఐఈఓ శంకర్‌నాయక్, ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ రఘువర్ధనX రెడ్డి



డీఐఈఓను సన్మానిస్తున్న అధ్యాపకులు

భూత్పూర్: బట్టి చదువులతో భవిష్యత్తు ఉండదని, విద్యార్థులు స్వంత జ్ఞానంతో అర్ధమయ్యే విధంగా అధ్యాపకులచేత సందేహాలను నివృత్తి చేసుకొని విద్యలో రాణించినట్లైతే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఐఈఓ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం భూత్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యలో ఏవిధంగా రాణించాలి. నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత విషయాలపై డీఐఈఓ శంకర్‌నాయక్ విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాలమూరు జిల్లాలోనే భూత్పూర్ కళాశాల గత ఏడాది ఉత్తీర్ణత శాతంలో జిల్లాలోనే మొదటి స్థానాన్ని పొందిందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబ్‌నగర్ ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ రఘువర్ధనX రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నైపుణ్యత గల అధ్యాపకులు ఉంటారని, వారి సేవలను వినియోగపరుచుకోవల్సిన అవసరం విద్యార్థులపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీని వాస్‌రెడ్డి, వసుంధర, మౌజెస్, ఆంజనేయులు, విజయంత, ప్రవీణ్, నాగరాజు, వేదవాణి, రజిత, అక్తర్, సుధారాణి ఉన్నారు.

మినీ ఇంటర్వ్యూ

తాగునీటి ఎద్దడిపై అధికారులకు నివేదిస్తాం

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్



అడ్డాకుల: సరైన వర్షాలు కురవక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో మండలంలో తాగునీటి ఎద్దడి తీరలే దు. దీని విషయమ్మై పై అధికారులకు నివేదిస్తామని ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ ప్రదీప్ తెలిపారు.

ఏఏ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉంది?

ఉమ్మడి అడ్డాకుల మండలంలో తిమ్మాయిపల్లి తాండ, జానంపేట, పొల్కంపల్లి గ్రామాల్లో తీవ్రతాగునీటి ఎద్దడి నెలకొంది. సరైన వర్షాలు లేక పోవడం వల్ల బోర్లు రీచార్జ్‌కాలేదు. దీంతో వేసవి కాలంలోని పరిస్థితి అలాగేఉంది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారా?

మండలంలో జూనX చివరి వారంలోనే ట్యాంకర్ల ద్వారా సరఫరాను నిలిపి వేశాం. వర్షాకాలం ప్రారంభం కావడంతో లీజీకిచ్చిన రైతులు బోర్లను వ్యవసాయ పొలాలకు వాడుకుంటున్నారు. తాగునీటి ఎద్దడి నెలకొన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం సర్పంచX లు విజ్ఞప్తి చేస్తున్నారు. జూలై 31వ తేది వరకే ట్యాంకర్లు పెట్టాలనే నిబంధన ఉంది. తాగునీటి ఎద్దడి విషయమ్మై పై అధికారులకు నివేది స్తున్నాం.

మిషనX భగీరథ పనులు ప్రారంభమయ్యాయా?

మిషనX భగీరథ పథకంలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మండలంలోని నందిపేట, గాజులపేట, పూర్తితాండ, కొమ్మిరెడ్డిపల్లి, రాచాల, అడ్డాకుల, తిమ్మాయపల్లి తాండాలలో పనులు జరుగుతున్నాయి.

మిగితా గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం చేపట్టరా?

భవిష్యతX తరాలను దృష్టిలో ఉంచుకొని జనాభ ప్రాతిపదికన మిషనX భగీరథలో సామర్థ్యాన్ని బట్టి ట్యాంకులు మంజూరు చేశారు. దీన్ని ఆధారంగానే అప్పటి వరకు సరిపోయే విధంగా పథకాన్ని రూపొందించారు. దానికి అనుగుణంగానే పనులు జరుగుతున్నాయి.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నిన్నుకోరి

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	90	కాకరకాయ	40
టమాట	40	చౌవలకాయ	30
వంకాయ	30	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	10
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మాటకు కట్టుబడతాం


అధికారులకు సూచనలిస్తున్న మంత్రి జూపల్లి

- కేఎల్ఐని పూర్తి చేసి సెప్టెంబర్ నాటికి కల్వకుర్తికి సాగునీరందిస్తాం...
- ముగ్గురు సీఎంలు చేయలేని పనిని మూడేళ్లలో కేసీఆర్ చేసిచూపుతున్నారు..
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తిఅర్బన్/మిడ్జిల్: ఉద్యమ స్ఫూర్తితో కేఎల్ఐని సెప్టెంబర్-2017 నాటికి పూర్తి చేసి కల్వకుర్తికి సాగునీరందిస్తామని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం మాదని పేర్కొన్నారు. ముగ్గురు సీఎంలు చేయలేని పనులను.. మూడేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. కేఎల్ఐ పనులను తిమ్మరాశిపల్లి నుంచి మొదలుకొని అవాంఛ బ్రిడ్జి నిర్మాణం వరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి జూపల్లి పరిశీలించారు. పురోగతిని క్షేత్రస్థాయిలో చూసి సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని 27ఏళ్లుగా సాగదీస్తూ వస్తున్నారని, మూడేళ్ల తెలంగాణ పాలనలో పూర్తి చేయించి కల్వకుర్తికి సాగునీరు తీసుకొస్తున్న ఘనత తమదేనన్నారు. రైతుల పొలాలకు సాగునీరందితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని, పీఠాలు కదులుతాయని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డిని మూడేళ్లలో పూర్తి చేసి 7లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు.వారివెంట టీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్X చార్జి ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్X బృంగి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ గిరి పర్వతాలుగౌడ్, పలువురు నాయకులు ఉన్నారు.

మూడేళ్లలో చేసి చూపించాం

గత కాంగ్రెస్ ప్రభత్వంలో పదేళ్లుగా చేపట్టని పనులను తాము మూడేళ్ళలో చేసి చూపించామని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనులు పూర్తికాలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వైస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి, ఇరిగేషన్‌శాఖ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, సుదర్శన్‌రెడ్డిల నిర్లక్ష్యం వల్లే నేడు ఎంజీకేఎల్ఐతో పాటు రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనులు ఏ మాత్రం పూర్తి కాలేదని తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం చిల్వేర్ గ్రామ శివారులోని దుందుభీవాగుపై నిర్మిస్తున్న ఎంజీకేఎల్ఐ అక్విడెక్ట్ పనులను పరిశీలించి అక్కడే ఉన్న అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. ఇప్పటి వరకు ఏ ఇరిగేషన్ మంత్రి కూడ ప్రాజెక్టుల వద్దకు పనులను పరిశీలించిన పాపాన పోలేదని, నేడు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు ప్రాజెక్టులను సందర్శించడమే కాకుండా అక్కడే నిద్రిస్తూపనులను వేగవంతం చేయిస్తున్నారన్నారు. మంత్రివెంట ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, నాయకులు బాలాజీసింగ్, ఆనందకుమార్, భూపతిరెడ్డిలతో కేఎల్ఐ అధికారులున్నారు.

బుల్లెట్ కన్నా.. బ్యాలెట్ మిన్న


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్

- 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదుకావాలి
- ఎన్నికల్లో మద్యం, డబ్బును నిరోధించండి
- పార్టీలు మారే నాయకులపై రాజ్యాంగ సవరణ చేయాలి
- ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్

అలంపూర్ : బుల్లెట్ కన్న.. బ్యాలెట్ మిన్న అని రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ అన్నారు. సోమవారం జోగుళాంబగద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్, కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలన్నారు. భారతదేశ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 15నుంచి 17సంవత్సరాల వయసున్న విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించాలనే ఆదేశాలతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, కాలనీవాసులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. 2019లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వస్తున్నాయని, 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సంబంధిత అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఓటు వినియోగించుకునే వారు మద్యం, డబ్బును తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు న మోదు చేసుకోవడానికి గ్రామాల్లో స్థానికత ఉండాలని, భారతదేశ పౌరుడై ఉండాలన్నారు. 2017జనవరి 1 నాటికి 18సంవత్సరాలు నిండి ఉంటే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫాం నెం. 6లో పేరు నమోదు చేసుకోవడానికి, ఫాం 7లో మార్పులు, చేర్పులు, ఫాం-8లో ఓటరు పేరుతో పాటు తండ్రి పేరు సరిచేసుకోవడం, ఫాం 8ఏలో నియోజకవర్గంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారేటప్పుడు ఉపయోగించుకోవచ్చన్నారు. కొంతమంది విద్యార్థులు అడిగిన ప్రశ్నకు ఎన్నికల కమిషనర్ సమాధానాలు చెప్పారు.

● మొక్కలు నాటిన కమిషనర్, కలెక్టర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్, కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ మొక్కలు నాటి గ్రామం, పట్టణం, రాష్ట్రం పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఆర్డీఓ స్వర్ణలత, సర్పంచ్X పిండి జయరాములు, ప్రిన్సిపాల్ హృదయరాజు, తహసీల్దారు మంజుల, ఎంపీడీఓ మల్లికార్జున, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎంపీడీఓ సస్పెన్షన్X కు
మంత్రి జూపల్లి ఆదేశం

కల్వకుర్తిఅర్బన్ : పింఛన్X కు అర్హులుగా ఉన్న వారిని అభయ హస్తంలో ఎందుకు ఉంచారంటూ... రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కల్వకుర్తి ఎంపీడీఓ విశ్వనాథం, ఈఓపీఆర్డీలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి వచ్చిన మంత్రిని పలువురు వృద్ధులు కలిసి తమకు అభయహస్తంలో పింఛన్X డబ్బులు నెల నెలా రావడం లేదని మొరపెట్టుకు న్నారు. స్పందించిన మంత్రి జూపల్లి 70 ఏళ్లు, 75 ఏళ్లు నిండిన వృద్ధులు, వితంతువులను అభయహస్తంలో ఏ విధంగా ఉంచారు, వారిని రెగ్యులర్ పింఛన్లకు ఎందుకు నమోదు చేయలేదంటూ ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. సంబంధిత డీఆర్‌డీఓ, అధికారులు మార్చాల గ్రామాన్ని సందర్శించి వృద్ధుల వివరాలను నమోదు చేయించాలని సూచించారు. మీ అందరికి ఆగస్టు నుంచే పింఛన్లు అందిస్తామని, సెప్టెంబర్ 1 నుంచి పింఛన్X డబ్బులు తీసుకోవాలని వృద్ధులకు మంత్రి జూపల్లి భరోసా ఇచ్చారు. మంత్రి ఆదేశాలతో సంబంధిత అధికారులు గ్రామంలో అభయహస్తంలో ఉన్న వారికి రెగ్యులర్ పింఛన్ల కోసం వివరాలను సేకరించారు.

మిద్దెపై నుంచి కిందపడ్డ విద్యార్థికి గాయాలు

ధన్వాడ: ఎస్సీ హాస్టల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి ప్రకాష్ ఆదివారం రాత్రి నిద్ర మబ్బులో హాస్టల్ మిద్దె పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన సంఘటన మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడలో చోటు చేసుకుంది. నారాయణపేట మండలం పేరపళ్ల పంచాయతీ కొత్తపల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థి ప్రకాష్(12) బాలుర ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం రాత్రి హాస్టల్ కింది గదుల్లో వాసన, పురుగులు వస్తున్నాయని సహ విద్యార్థులతో కలిసి పై భాగంలో నిద్రించాడు. అర్ధరాత్రి దుప్పటి కప్పుకొని కిందికి దిగుదామని వచ్చి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో విద్యార్థి ఎడమ చెవి, ముక్కునుంచి రక్తం కారింది. సహ విద్యార్థులు ట్యూషన్X మాస్టర్లు నరెందర్, రాజులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు సమాచారమందించారు. వార్డెన్X వెంటనే చికిత్స నిమిత్తం విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని చికిత్స నిర్వహించలేదని చేతులెత్తేయడంలో ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించి విద్యార్థి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు ధ్రువీకరించినట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి ఎస్‌వీఎస్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి


యువకుల మృతదేహాలు

కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామాన్ని సందర్శించి తిరిగి తమ సొంతూరికి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు. పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన గొల్ల సురేష్(25), పరమేష్ (24)లు ఇద్దరు ఆదివారం సోమశిల కృష్ణానది అందాలను తిలకించేందుకు వచ్చారు. రాత్రి 8 గంటల సమయంలో యువకుల కుటుంబ సభ్యులు ఫోన్X చేసి ఎప్పుడొస్తున్నారని అడగ్గా బయలుదేరుతున్నామని చెప్పిన యువకులు ఎంతకీ ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసు సిబ్బంది సోమశిల నుంచి కొల్లాపూర్ రహదారిలో ఉన్న నల్లమలలో గాలించగా సురేష్, పరమేషల మృతదేహాలు రోడ్డు పక్కన ఉన్న లోయలో పొదల మధ్య కనిపించాయి. ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. సురేష్ తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ విలేకర్లతో తెలిపారు.

రేపు రైతు న్యాయ సమ్మేళనం

మహబూబ్‌నగర్ టౌన్: ఈనెల 2న ఆమ్‌ఆద్మీ పార్టీ రైతున్యాయ సమ్మేళనంలో భాగంగా నిర్వహించనున్నట్లు బస్సు యాత్రను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి కోరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బస్సు యాత్రలో ఏ.ఏ.పీ కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



కౌన్సిలర్ అక్తర్‌బేగంను టీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

టీఆర్ఎస్‌లోకి మరో కౌన్సిలర్

రాజేంద్రనగర్: అధికారపార్టీలోకి కౌన్సిలర్ల వలసల పరంపర కొనసాగుతోంది...రోజుకో పార్టీ కౌన్సిలర్ గులాబీ కండువా కప్పు కుంటుండగా కౌన్సిల్‌లో టీఆర్ఎస్ బలం అనూహ్యంగా పుంజుకుంటుంది..కాంగ్రెస్, బీజేపీ పార్టీలను లక్ష్యంగా చేసుకుని అధికార పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది..సోమవారం 18వ వార్డు కౌన్సిలర్ అక్తర్ బేగం కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తన నివాసంలో గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో కౌన్సిల్‌లో మెజార్టీ సభ్యులను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించగా ప్రస్తుతం ఆ పార్టీలో ఆరుగురు మాత్రమే మిగిలారు. అదే విధంగా బీజేపీ నుంచి ఆరుగురు గెలుపొందగా నలుగురు అధికార పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి మరికొందరు కూడా టీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు, 21వ వార్డు కౌన్సిలర్ పద్మజాయాదవ్ అమెరికా వెళ్తున్నందున తిరిగి వచ్చాక పార్టీలో చేరతారన్న ప్రచారం సాగుతుంది. పార్టీలో చేరిన కౌన్సిలర్ అక్తర్‌బేగం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, వార్డుల్లో జరుగుతున్న పనులను, వార్డు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని టీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, వైస్ చైర్మన్ కె రాములు, గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కోరమోని వెంకటయ్య నాయకులు శివరాజు, మహమూద్‌అలీ, శరత్ చంద్ర, అమరేందర్‌రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

జీవ సాంకేతిక శాస్త్రంపై అవగాహన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎన్ టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సోమవారం జీవసాంకేతిక శాస్త్రంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థినులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.సుభాషిణి మాట్లాడుతూ మానవ జీవితానికి, మానవాళి సంక్షేమానికి ఎన్నో విషయాలను తెలియజెప్పే శాస్త్రమే జీవసాంకేతికశాస్త్రం అని అన్నారు. ప్రతి విద్యార్థి అధ్యాయనం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీబీ జైనబ్, వైస్ ప్రిన్సిపాల్ హుమెరాసైయిల్, అధ్యాపకులు మల్లీశ్వరి, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

'గురుకులాల కార్యదర్శిపై ఆరోపణలు సరికాదు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: గురుకులాల కార్యదర్శి ప్రవీన్ కుమార్‌పై విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదని తెలంగాణ గురుకులాల పెరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జోడుపెంటయ్య, కార్యదర్శి బాలయ్య సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. జ్ఞానం యాత్ర పేరుతో విజ్ఞానాన్ని అందిస్తున్న ప్రవీన్ కుమార్‌పై అనవసరంగా మానవత్ రాయ్ విమర్శిస్తున్నారన్నారు.ప్రవీణ్ దళిత, గిరిజన పిల్లలకు గురుకులవిద్యను అందించే మరో అంబేద్కర్ అని కొనియాడారు.

ఉద్యమకారులను విస్మరించిన టీఆర్ఎస్

మహబూబ్‌నగర్ టౌన్: తెలంగాణ ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారులను టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని సంఘం అధ్యక్షుడు వేములబాల్‌చందర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మాటతప్పిందన్నారు. ఇప్పటికైన కళాకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

'వీఓఏలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

కలెక్టరేట్: వీఓఏల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని సంఘం నాయకులు రాంచందర్, ఎన్.కురుమూర్తి కోరారు. సోమవారం వీఓఎ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)ల సంఘం ప్రతినిధి బృందం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాల పోషణ భారమైందన్నారు. నాయకులు ధర్మా, వి.శేఖర్, ఎ.రమేశ్, పి.రాములు, బి.నరేష్, గోవిందు, బుగ్గప్ప, మల్లేష్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

- పెచ్చులూడిన పైకప్పు
- భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
- పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని విద్యాశాఖ అధికారులు



క్రిస్టియన్ పల్లిలోని ప్రాథమిక పాఠశాల (ఇన్ సెట్)లో పెచ్చులూడిన భవనంపై కప్పు

క్రిస్టియన్‌పల్లి, (భగీరథకాలనీ): పాలమూరు మున్సిపాలిటీలో విలీన గ్రామపంచాయతీ క్రిస్టియన్ పల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాల భవనాలను 300ల చదరపు గజాల స్థలంలో నిర్మించారు. అందులో ఒకటి పురాతన కాలంలోనిది. గ్రామప్రముఖులు చదువుకున్నదని కూల్చకుండా తాళం వేశారు. పాఠశాలలో సుమారు 180మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కనీసం ఉదయం ప్రార్థన చేద్దామన్నా, ఆటలాడుదామన్నా స్థలం లేదు. ఇక్కడ చదువుకునేది చుట్టు పక్కల తండాల పిల్లలు, చిన్నచిన్న కంపెనీల్లో, వలస వచ్చిన కూలీల పిల్లలే ఎక్కువగా ఉన్నారు. పలుమార్లు పాత భవనాన్ని కూల్చివేయాలని సంబంధిత విద్యాశాధికారుల దృష్టికి తీసుకుపోతే.. సరే అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. పాతభవనాన్ని కూల్చివేస్తే కనీసం పిల్లలు ఆడుకోవడానికి , ఉదయం ప్రార్థన చేసుకోవడానికి ఉపయోగపడుతుంది కదా అని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం వేలకోట్ల రూపాయాలను వెచ్చిస్తున్నా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పాతభవనాన్ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్థలం లేక ఇబ్బంది



పాఠశాల భవనాల్లో ఏడు తరగతులను నిర్వహిస్తున్నారు.పాఠశాలలో కనీసం ప్రార్థన చేసుకోవడానికి, ఆడుకోవడానికి స్థలంలేదు. పాఠశాల ఆవరణలో ఉన్న పాతభవనాన్ని కూల్చివేస్తే ఇబ్బందులు తప్పుతాయి. కూలితే ఎవరు బాధ్యత వహిస్తారు? పలుమారు అధికారుల దృష్టికి తీసుకుపోయిన స్పందన లేదు.

- జైపాల్, స్థానికుడు

డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది



పాఠశాలలో వంటకు, ఇతర అవసరాలకు వినియోగించిన వేస్టేజి నీరు బయటికి పోయేందుకు డ్రైనేజీ లేదు. దాంతో రోడ్డుపైనే పారబోస్తున్నారు. దానితో పాదచారులు, చుట్టుపక్కల వారు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ ఏర్పాటు చేయాలి.

- బి.ఎస్.చార్లెస్, కాలనీవాసి

పూర్తిగా తాళం వేశాం



పాఠశాల ఆవరణలోని పాతభవనం ఎప్పుడు కూలుతుందోననే భయంతో తాళం వేశాం. దానిని తొలగిస్తే స్థలం కూడా కలిసోస్తుంది. విద్యార్థులు ఆడుకునేందుకు వీలుంటుంది. అధికారుల దృష్టికి తీసుకుపోయాం.

- శ్రీకాంత్, హెచ్ఎం

డీఈఓ దృష్టికి తీసుకుపోయాం



శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలని డీఈఓ దృష్టికి తీసుకుపోయాం. ఆయన సానుకూలంగా స్పందించారు. కొత్త భవనానికి నిధులు మంజూరైన వెంటనే తొలగిస్తామన్నారు. భవనాన్ని తొలగించేందుకు మా తరుపున ప్రయత్నిస్తున్నాం.

- కౌన్సిలర్ ప్రసన్న ఆనంద్

3న బాస్కెట్, హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3న జిల్లా కేంద్రంలోని స్టేడియంలో బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి యం. హన్మంత్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ - 14, అండర్ -17 బాల బాలికలు పాల్గొనాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నుంచి బోనోఫైడ్ ధ్రువపత్రాన్ని విధిగా తీసుకురావాలని సూచించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

మహబూబ్‌నగర్ టౌన్: శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా పట్టణంలోని శివాలయంలో భక్తుల ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పెద్ద శివాలయంలో సాంబశివాలయం, రాజేంద్రనగర్‌లో శివాలయం, స్థానిక కలెక్టర్ కార్యాలయం గేట్ వద్ద ఉన్న శివలింగం, కాటన్ మిల్లు శివాలయంతో పాటు పలు దేవాలయాలలో ఉదయం భక్తులతో కిటకిటలాడాయి. పలువురు భక్తులు కుటుంబ సమ్మేతంగా దేవాలయానికి వచ్చి రుద్రాభిషేకం నిర్వహించారు.

పెద్ద శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వీరన్నపేట, (భగీరథకాలనీ): శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా స్థానిక వీరన్నపేట పెద్దశివాలయంలో ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వైస్ చైర్మన్ కె.రాములు, కౌన్సిలర్ జ్యోతిశివరాజ్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీలో జాంఢ్ర కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 5లక్షలు భవన నిర్మాణానికి కేటాయించారు. నాయకులు వెంకటయ్య, శాంతయ్య, అంజి, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసుకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారకన్



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బీర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కొతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

3నుంచి జిల్లాస్థాయి ఓపెన్ టూ ఆల్ కబడ్డీ పోటీలు

మద్దూర్: ఈ నెల 3నుంచి అచ్చంపల్లిలో జిల్లాస్థాయి ఓపెన్ టూ ఆల్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దస్తప్ప, మాణిక్యప్ప, వెంకటేష్, లక్ష్మణ్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

న్యాయం కోసం నందిపాడ్ దళితుల పాదయాత్ర

మద్దూర్: న్యాయం చేయాలని కోరుతూ నందిపాడ్ గ్రామ దళితులు పాదయాత్ర చేపట్టారు. గ్రామంలోని దళితుల గుడిసెలను జేసీబీలతో నేటమట్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామం నుంచి పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భం గా సీపీఎం నాయకుడు హన్మంతు మాట్లా డారు. ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న దళితు ల గుడిసెలను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఈ విషయమై పట్టించు కోవడం లేదన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : యముడు 3
కోస్గి
శ్రీలక్ష్మి : ఓం నమో వెంకటేశాయా

గుజరాత్ తరహా అభివృద్ధి
బీజేపీతోనే సాధ్యం

● బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ

మద్దూర్ : తెలంగాణ రాష్ట్రం గుజరాత్ తరహా అభివృద్ధి చెందాలంటే బీజేపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ అన్నారు. సోమవారం మండలంలోని భూనేడ్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. నీళ్లు, నియమకాలు తదితర వాటిని ఆంధ్ర ప్రాంతం నుంచి సాధించుకుందని ఐతే టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో అవి ఏవీ తెలంగాణ ప్రజలు పొంద లేక పోతున్నారన్నారు. ఎన్నో ఆశలు చూయించి పార్టీలోకి చేర్చుకోవడమే తప్పా రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పూర్తిస్థాయిలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చందుకు శ్రేణులు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని కథమైందని, టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే అన్నారు. మోది పాలనలో తెలంగాణ ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, మండల నాయకులు గోపాల్‌గౌడ్, వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిములు గౌడ్, హన్మంత్ రెడ్డి, దస్తప్ప, తదితరులు పాల్గొన్నారు.


భూనేడ్‌లో మాట్లాడుతున్న నామాజీ

సంగంబండ రిజర్వాయర్‌కు నీటి విడుదల


నీటిని విడుదుల చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్: రాజీవ్ భీమా ఎత్తిపోతలలో అంతర్భాగమైన సంగంబండ రిజర్వాయర్‌కు సోమవారం సాయంత్రం భీమా లిఫ్ట్-2 పంప్ హౌజ్ నుంచి ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నీటిని విడుదల చేసి మాట్లాడారు. భీమా ఎత్తిపోతల పథకం మొదటి దశలో భాగంగా సంగంబండ, భూత్పూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లకు కృష్ణానది నీటి తో నింపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో రైతుల ఆయకట్టు భూములకు నీటిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న పక్షం రోజుల్లో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లను నీటితో నింపి ఆయకట్టు కిందనున్న భూములకు సాగునీటిని అందించాలన్నారు. ఈయన వెంట మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ



ర్యాలీని నిర్వహిస్తున్న విద్యార్థులు

మక్తల్: స్థానికంగా సాయి జ్యోతి ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్లేకార్డులు పట్టుకొని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆజాద్ నగర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. ప్రతి ఒక్కరు గుట్కా, మత్తు పానియాలు మానుకోవాలని డ్రగ్స్ వల్ల సమాజంలో విపరీతపోకడల ఫలితాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓంప్రకాష్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు పవన్ కుమార్, అశోక్‌రెడ్డి, విజయ్ కుమార్, రాజేందర్, నర్సిములు, అరుణ , విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల నిరసన

మక్తల్: స్థానికంగా 133 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో పని చేస్తున్న కార్మికులు తమ ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మిక కేంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ మాట్లాడారు. గత 25 ఏళ్లుగా స్థానికంగా ట్రాన్స్‌పార్మర్ మరమ్మతు కేంద్రంలో కార్మికులుగా పని చేస్తున్న ఎస్‌పీఎం కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

వీఆర్వోలకు ఘన సన్మానం

మక్తల్: మండలంలోని కర్ని, ఖానాపూర్ గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న సిద్రామప్ప సోమవారం పదవీ విరమణ పొందారు. వీరికి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఓంప్రకాష్, రెవెన్యూ సిబ్బంది వీఆర్వో సిద్రామప్ప దంపతులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఖానాపూర్ గ్రామంలో సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ చిన్న రాములు, గ్రామస్థులు వీఆర్వోను సన్మానించారు. మక్తల్ వ్యవసాయ శాఖా గోదాంలో పని చేస్తున్న అటెండర్ గణేష్ పదవి విరమణ పొందడడంతో ఆయన్ను ఏఓ సుబ్బారెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు నారాయణ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: స్థానికంగా తహసీల్దార్ కార్యాలయంలో పెద్ద కడ్మూర్ గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న రత్నాకర్‌రెడ్డి సోమవారం పదవీ విరమణ పొందారు. ఈయన రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలతో సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయసుధ, ఎంపీడీఓ రాఘవ, డీటీ వాసూదేవ రావ్, ఆర్ఐ విజయ్, ఏఎస్ఓ రాజేష్, ఆయా గ్రామాల డీలర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.


వీఆర్వోను సన్మానిస్తున్న నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ఊట్కూర్ : ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రజావాణి సరైన మార్గం అని మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామాల నుంచి వచ్చిన మూడు ఫిర్యాదులను పరిష్కరించారు. వాటి పరిష్కారానికై సంబంధిత శాఖ అధికారులకు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఏఓ రాజేష్‌ఖన్నా, ఏపీఓ జయమ్మ, ఐకేపీ ఏపీఎం నర్సింలు, ఐసీడీయస్ సూపర్‌వైజర్లు ఊషారాణి, నీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

ఊట్కూర్ : మండలంలోని తిప్రాస్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఎంఈఓ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న విద్యాభ్యాసం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం విద్యా బోధనలు జరపాలని ఉపాధ్యాయలకు సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ రికార్డుల పరిశీలన

ఊట్కూర్ : మండలంలోని తిప్రాస్‌పల్లి పంచాయతీ పరిధిలోని బాపురం, అమిన్‌పురంలోని సామనూర్ గ్రామంలో సోమవారం భూ రికార్డులపై రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో నాయబ్ తహసీల్దార్ నాగన్న పాల్గొని మాట్లాడారు. భూ రికార్డులన్నీ సరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు భూ రికార్డులను సరిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. భూమి ఒకరి పేరిట వుంటే మరొకరు సాగు చేస్తున్నారని, కొందరికి రికార్డులో ఉన్నదాని కంటే ఎక్కువ వుంటే మరికొందరికి తక్కువ వుందన్నారు. అభ్యాంతరాలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. సామనూర్‌లో సీనియర్ అసిస్టెంట్ కాళప్ప రెవెన్యూ సభ నిర్వహించి భూముల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్ఓలు భీమన్న, సాయిబన్న, వీఆర్ఏలు గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూర్ : తిప్రాస్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు మెహన్ పిల్లలను పరీక్షించి ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. అనంతరం మాత్రలు ఇచ్చారు. పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, హెచ్ఎం గోపాలకృష్ణ, ఏఎన్ఎం సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవ విలువలు పెంచుకోవాలి

ఊట్కూర్ : మంచి సమాజ నిర్మాణం కోసం విద్యాతో పాటు నైతిక, మానవ విలువలు కలిగిన పౌరులుగా ఎదగాల్సిన అవసరం చాలా వుందని ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండ కేంద్రంలోని మిల్లతే ఇస్లామియా ఉన్నత పాఠశాలలో సమాజంలో విద్యా పాత్ర అనే అంశంపై యస్ఐఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మనిషికి ఒక గుర్తింపు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అన్వర్, ఎస్ఐఓ అధ్యక్షులు అబ్దుల్ రషీద్, అశ్రఫ్, షఫీ, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన రిలే దీక్ష

మక్తల్: స్థానిక తహసీల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు సోమవారం 12వ రోజుకు చేరాయి. అంతకుముందు లోక్‌సత్తా మక్తల్ అధ్యక్షుడు నారాయణ దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలలో సోమేశ్వర్ బండ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు తాయప్ప, శంకరప్ప, స్వామి, నిత్యానంద్, ఎల్లప్ప, భీమన్న పాల్గొన్నారు.

మొక్కలతోనే వాతావరణ సమతుల్యం

మక్తల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వృక్ష సంపదను పెంచితేనే వాతావరణం సమతుల్యత ఏర్పడుతుందని ఏపీఓ మాధవ్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి సత్యవాణి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరిత హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఇళ్ల ముందు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం, టీపీ మాణిక్‌రావ్, ఆంజనేయులు, బుచ్చప్ప పాల్గొన్నారు.

మొక్కలు నాటిన గిరిజన సేవా సంఘం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: హరితహారం కార్యక్రమంలో భాగంగా గిరిజన సేవా సంఘం ఉద్యోగులు, యువజన విద్యార్థి కార్మికులు, మహిళా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గిరిజన భవనX ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, యువజన సంఘం అధ్యక్షుడు రామవతX రవిరాథోడ్, నాయకులు సుదర్శనX , సభావతX సింగ్‌నాయక్, రవిరాజు, రవిరాజ్‌కుమార్, రాములునాయక్, చందర్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

'మాడల్ స్కూల్లో దివ్యాంగులకు స్కాలర్‌షిప్ మంజూరు చేయండి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: మాడల్ స్కూల్లో చదువుతున్న దివ్యాంగులకు స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయాలని ఆర్ఎంఎస్ఏ మాడల్ స్కూల్స్ రాష్ట్ర డైరెక్టర్ సత్య నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు, ఏఎస్ఓ, సీనియర్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెనX్స నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 2016 - 17 విద్యాసంవత్సరం స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తూ 2017-18కి సంబంధించిన దివ్యాంగుల లిస్టును హెడ్‌మాస్టర్‌తో తెప్పించు కోవాలని సూచించారు. అదేవిధంగా నేషనల్ స్కాలర్‌షిప్‌ను పొందేందుకు గాను 9వ తరగతి చదువుతున్న విద్యార్థినుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని ఆదేశించారు.

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు

రాజేంద్రనగర్: టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాల, ఆదర్శ జూనియర్‌లో నిర్వహించారు. కార్యక్రమంతో టీఆర్ఎస్‌వీ పాలమూరు జిల్లా కో-ఆర్డినేటర్ నవీనX రాజ్, సాయిరాం, అజయ్, ప్రణయ్, మహేష్, గణేష్, ప్రకాశX పాల్గొన్నారు.

వృత్తి ఆర్టీసీ మెకానిక్..ప్రవృత్తి నాటువైద్యం

- విరిగిన ఎముకలకు కట్టు కట్టడంలో హస్తవాసి
- సొంత ఖర్చులతో పసరు వైద్యం అందిస్తున్న వెంకటయ్య యాదవ్

బండమీదిపల్లి (వీరన్నపేట): ఆయన వృత్తి ఆర్టీసీలో మెకానిక్. ప్రవృత్తి వార సత్వంగా వచ్చిన నాటువైద్యం నిర్వహించడం. మహబూబ్‌నగర్ పట్టణంలోని బండమీదిపల్లికి చెందిన ఆర్టీసీ వెంకటయ్యగా గుర్తింపు పొందిన వెంకటయ్యయాదవ్‌కు వారసత్వంగా వచ్చిన నాటువైద్యాన్ని అభిరుచిగా మలుచుకున్నారు.తన వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తూ మిగిలిన సమయంలో పలు ప్రాంతాల నుంచి ఎముకలు విరిగి వచ్చే వారికి పసరువైద్యం అందిస్తూ మన్ననలు అందుకుంటున్నారు.

వనమూలికలతో పసరు వైద్యం

పట్టణ పరిధిలోని బండమీదిపల్లికి చెందిన వెంకటయ్యయాదవ్ కుటుంబ వారసత్వంగా వచ్చిన పసరువైద్యం నిర్వహిస్తున్నారు. వనమూలికలతో తయారు చేసే పొడి, ఆకులతో ఉచితంగా వైద్యసేవలందిస్తున్నారు.ప్రమాదాల్లో ఎముకలు విరిగినవారికి, నరాలు బెణికినవారికి ఈ వైద్యం మంచి ఫలితాలిస్తోంది. శ్రీశైలం, మన్ననూరు తదితర ప్రాంతాల నుంచి తనవైద్యానికి అవసరమైన మూలికలను తెప్పించుకునే వెంకటయ్య వాటిని ఎండబెట్టి వివిధ రీతుల్లో చూర్ణం చేసి దగ్గరుంచుకుంటారు. వాటితో పాటు స్థానికంగా బండమీదిపల్లి పరిసరాల్లో దొరికే కొన్ని ఆకులను తెచ్చి మెత్తగా నూరు కట్టు కడతారు. ఎముకలు విరిగిన స్థితి, రోగి వయసును బట్టి నయమయ్యే సమయం ఆధారపడి ఉంటుందని, ఒక కట్టు , రెండు కట్లు, గరిష్ఠంగా మూడు కట్లతో ఎముకలు అతుక్కునేలా వైద్యం చేస్తానన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు, పొరుగున ఉన్న రాయచూరు తదితర ప్రాంతాల నుంచి వైద్యానికి వస్తుంటారని తెలిపారు. ఎముకలు బాగా విరిగి నడవలేని స్థితిలో ఉన్న వారికోసం ఇంటి దగ్గర రెండు గదులను నిర్మించి ఉచితంగా సేవ చేస్తున్నట్లు వివరించారు.

- ఎవరి దగ్గరా ఫీజు రూపంలో తీసుకునేదేమీలేదని, స్థితిమంతులు, స్థోమత గల వారు ఇస్తే తీసుకుంటామని వెంకటయ్య చెబుతున్నారు.
- మహబూబ్‌నగర్ పూర్వపు ఎస్పీలు ఆర్‌కే మీనా, జితేంద్రతో పాటు, మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే పులివీరన్న, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తనను అభినందించడంతో పాటు ఆయా సందర్భాల్లో ప్రశంసాపత్రాలు అందజేశారని వెంకటయ్యయాదవ్ హర్షం వ్యక్తం చేశారు.


వృద్ధురాలి విరిగిన కాలుకు కట్టు కడుతున్న వెంకటయ్య

ఘనంగా ప్రేమ్‌చంద్ జయంతి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రేమ్‌చంద్ 138వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రేమ్‌చంద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ శివలీల నివాళి అర్పించారు. కార్యక్రమంలో హిందీ ఆచార్యులు వివేక్‌కుమార్‌దూబే, డాక్టర్ సుబ్బారావు, విజయ్‌కుమార్, హరినాథ్, రామనX గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

పాలమూరు: వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 12వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలోని అర్బనX తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షల్లో 6, 18వ వార్డులకు చెందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కూర్చున్నారు. నాయకులు కావలి కృష్ణయ్య, డంగు అంజనేయులు, కావలి మణ్యం, కావలి చెన్నయ్య, పోలే లాలయ్య, నీలప్ప, వెంకటయ్య, భీమయ్య, కొమ్ము కొండన్న, శివరాములు, చెన్నకిష్టయ్య, బచ్చన్న, బి.రాములు, సి.లక్ష్మయ్య, కె.నరసింహులు, చందు దీక్షలో కూర్చున్న వారిలో ఉన్నారు.

దళితులపై దాడులకు పాలకుల స్పందనేది..?

పాలమూరు: దళితులపై దాడులు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎనX జీవోస్ భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. దళితుడినే రాష్ట్రపతిని చేశామని మోదీ ప్రభుత్వం చెప్పుకోవడం కాదుగాని దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బి.మణ్యం, వి.ఆంజనే యులు, టి.శ్రీనివాసులు, బి.మున్నయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శివసహస్రనామ స్తోత్రపారాయణం



రాజేంద్రనగర్: పట్టణ వీరశైవ లింగాయతX లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో పట్టణములోని లక్ష్మి నర్సింహస్వామి , ఐశ్వర్యేశ్వరస్వామి దేవాలయాల్లో ఘనంగా శివసహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. మూడు సంవత్సరాల నుంచి ప్రతి సోమవారం శివసహ స్రనామ స్తోత్ర పారాయణం చేయడం ఆనవాయితీగా వస్తుంది. కార్యక్రమానికి మహేశ్వర స్వామి ముఖ్య వక్తగా హాజరై శివ మహత్యం గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో వీరశైవలింగాయతX లింగబలిజ అధ్యక్షులు వీరేశలింగం, పట్టణ అధ్యక్షుడు పోకల శివుడు, కార్యదర్శి శివలింగం, శరవన్న, మల్లేశప్ప, చంద్రశేఖర్, శేఖర్‌చంద్రమౌళి, అనిత, హేమలత, చంద్రకళ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

మహబూబ్‌నగర్ క్రీడలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం నుంచి విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరు కనీసం పది మొక్కలునాటి కాపాడాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సనX రాధాఅమర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు అధికారి గంగిరెడ్డి, రేంజ్ ఫారెస్ట్ అధికారి మధుసూద నX రెడ్డి, డీవైఎస్ఓ సత్యవాణితో పాటు సౌట్స్, అండ్ గైడ్స్,ఎనX సీసీ పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కను నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే


ర్యాలీకి వచ్చిన విద్యార్థినులు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


పాటలు పాడుతున్న కళాకారులు

'పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని డీఈఓ సోమిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్ట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మర్యాద సురేందర్‌రెడ్డి రచించిన తొలి అడుగు కవిత సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ కవి మర్యాద సురేందర్‌రెడ్డి మరిన్ని కవితలు రాసి ప్రజల్లోకి తీసుకు రావాలని ఆకాంక్షించారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ, తదితరులు

కార్యక్రమంలో కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంతX , హెచX ఎం వాసంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలు మరువలేం'

మహబూబ్‌నగర్ టౌన్: ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి కృషి చేసి పదవీ విరమణ చేసిన ఎంసీ అజీమొద్దీనX , ఏడీసీ రవికుమార్‌యాదవ్ సేవలు మరువలేమని మహబూబ్‌నగర్ డీఎం రాజగోపాల్‌రావు అన్నారు. సోమవారం డిపో ఆవరణలో పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులను డీఎం సన్మానిం చారు. సంఘం నాయకులు వహీద్, ఎంఎఫ్ రాజశేఖర్, డీఎస్. చారి, వెంకటయ్య యాదవ్, శ్రీనివాసులు, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.


రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న డీఎం

40 వేలకు తగ్గకుండా మొక్కలు నాటాలి : ఎంపీడీఓ

నారాయణపేట రూరల్ : హరితహారంలో భాగంగా ప్రతి గ్రామంలో విధిగా 40వేలకు తగ్గకుండా మొక్కలు నాటేలా ఈజీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సి. వెంకటయ్య ఆదేశించారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో హరితహారంపై సోమవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రైతుల పొలం గట్లతో పాటు ఇంటి ఆవరణల్లో, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. నీటి వసతి ఉన్న రైతులకు ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారథి, ఏపీఓ స్వామి, ఏపీఎం నిర్మల, ఈసీ వినయ్, టీఏ బాల్‌రాజ్, ఎఫ్ఏ భాగ్యమ్మ ఉన్నారు.

కేసీఆర్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి

- హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ

మరికల్ : మాటల మాంత్రికుడు కేసీఆర్ నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ అన్నారు. స్థానికంగా సోమవారం బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాగురావు మాట్లాడుతూ సకలజనుల సమ్మెతో రాష్ట్రం ఏర్పడిందని, కేసీఆర్ ఒక్కరితో రాలేదన్నారు. ఎన్నికల ముందు వచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇస్తున్నా అన్ని నేనే చేస్తున్నానని కేసీఆర్ చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి టీడీపీ నుంచి గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని టీఆర్ఎస్‌లో చేరి ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కేసీఆర్ చేస్తున్న మోసాలను గ్రామగ్రామాన ప్రచారం చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సన్ గౌడ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నారా కొండయ్య, మండల, పట్టణ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వేణు, ఏబీవీపీ మండల కన్వీనర్ రాజేష్, వెంకటేష్, రమేష్, మౌనేష్‌గౌడ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం



పాతపల్లిలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

ధన్వాడ : రైతుల ఆత్మహత్యలను నివారించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం డిమాండ్ చేశారు. మండలంలోని పాతపల్లి గ్రామంలో సోమవారం ఆయన ఏఐకేఎంఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడారు. దేశానికి అన్నంపెట్టే రైతు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్య చేసుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు వ్యవసాయం మొత్తానికి ఖర్చు అయ్యే దానిలో 50 శాతం కలిపి గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందించాలని, వ్యవసాయ కూలీలకు సమగ్ర వ్యవసాయ కనీస వేతనాలు పొందేలా చట్టం తేవాలన్నారు. గిట్టుబాటు ధరకోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.కృష్ణయ్య, పేరప్ప, బీరప్ప, జి.కె.రాములు, రాజు, నర్సిములు, శ్రీనివాసులు, చెన్నప్ప, వెంకట్‌రెడ్డి, గుండప్ప, తిర్మలయ్య, అంజలి రాంచంద్రి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీఆర్ఎస్ నేత మృతి

ధన్వాడ : మండలంలోని ఎరగడ్‌పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు కుర్వ గౌడునర్సప్ప(80) సోమవారం ఉదయం ఎంనోన్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సప్ప చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో గౌని శ్రీనివాసులు, రాములు, సతీష్, నక్కల రాములు, దొబలప్ప తదితరులున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అరెస్టు

ధన్వాడ : సిరిసిల్ల జిల్లా నేరెడ్ గ్రామానికి వెళ్లడానికి కాంగ్రెస్ జిల్లా నాయకులతో కలిసి బయలేదిరిన ఆ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షుడు నరహరిని మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ నేరెడ్ గ్రామంలో దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

పట్టు రుబెల్లా పుస్తకం ఆవిష్కరణ

మరికల్ : పట్టు రుబెల్లా వ్యాధి నివారణ పుస్తకాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్ తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. పట్టు రుబెల్లా వ్యాధి నివారణకు ఎంఆర్ టీకాను పిల్లల తల్లిదండ్రులు తప్పక వేయించాలని సూచించారు. ఎంఆర్ టీకాలు ఆగస్టు 17నుంచి సెప్టెంబర్ 23వరకు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో డా.హరినాథ్, ఆయుబ్‌ఖాన్ , బస్వరాజ్ పాల్గొన్నారు.

కోటకొండలో నీటి ఎద్దడిని తీర్చాలని వినతి

నారాయణపేట రూరల్ : నీటి ఎద్దడిని తీర్చాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలంలోని కోటకొండ గ్రామస్థులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు, మండల ప్రత్యేక అధికారి భిక్షపతికి, తహసీల్దార్ పార్థసారథిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో బి.యాదగిరి, కాశీనాథ్, రఫిక్, సలీం, లక్ష్మప్ప, ఇస్మాయిల్, హాజీ మలాంగ్, రాములు తదితరులున్నారు.

మిజిల్స్ రుబెల్లాపై అవగాహన

నారాయణపేట రూరల్ : మండలంలోని భైరంకొండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు మిజిల్స్ రుబెల్లాపై సోమవారం అవగాహన కల్పించారు. 9నెలల నుంచి 15ఏళ్ల లోపు చిన్నారులకు తట్టు లాంటి రోగాలు రాకుండా ముందస్తు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన హెచ్ఎంకు సన్మానం

నారాయణపేట రూరల్ : మండలంలోని సింగారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే హెచ్ ఎం ఎంఎస్ కుమార్ పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.నాగిరెడ్డి, నాగరాజు, నర్సింహ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ అటెండర్‌కు..

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన మొగులప్పను సోమవారం రెవెన్యూ సిబ్బంది స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారథి ఎంపీడీఓ వెంకటయ్య, డీటీ ప్రమీల, వీఆర్వోలు తదితరులున్నారు.

ధన్వాడ తహసీల్దార్ శంకరయ్యకు..

ధన్వాడ : స్థానిక తహసీల్దార్‌గా పని చేసి సోమవారం పదవి విరమణ పొందిన శంకరయ్య దంపతులను రెవెన్యూ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, డీలర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్‌రెడ్డి, ప్రత్యేక అధికారి అబ్దుల్ సహిద్, ఎంపీడీఓ శశికళ, రాంచందర్‌రావు, వెంకట్‌రెడ్డి, రాంచంద్రయ్య, రమణారావు, సతీష్‌రెడ్డి, మధుసూదన్ , తిరుపతయ్య, అమర్‌నాథ్, నిరంజన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉమేష్‌కుమార్, నరహరి, గోవర్ధనాచారి, సురేందర్‌రెడ్డి, అంజనేయులు, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

'పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పని సరి'

కోయిలకొండ : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి అని హెచ్ ఎం షమీ అన్నారు. స్థానిక పాఠశాలలో పని చేస్తున్న చిట్టెమ్మ పదవి విరమణ పొందడంతో సోమవారం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిట్టెమ్మ పాఠశాలకు ఎనలేని సేవలు చేసిందని, విధి నిర్వహణలో నిజాయితీ పాటించిందన్నారు.



చిట్టెమ్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేటి కార్యక్రమాలు..

వంట గది పనులకు భూమి పూజ

నారాయణపేట రూరల్ : మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.2లక్షల పైచిలుకు నిధులతో మంజూరైన పాఠశాల వంటగది నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరి రాములు, గ్రామ అధ్యక్షుడు గవినోళ్ల విశ్వనాథ్, లక్ష్మీనర్సింహారెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు.

కస్తూర్బా పాఠశాల ప్రారంభం

మరికల్ : మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, డీఈఓ సోమిరెడ్డి తదితరులు హాజరై కస్తూర్బా పాఠశాలను ప్రారంభించనున్నారని ఎంఈఓ మధుసూదన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

రైతు సమ్మేళన యాత్ర

రైతు సమ్మేళన యాత్ర మంగళవారం మండల కేంద్రానికి రానుందని, ఈ యాత్రను జయప్రదం చేయాలని రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రాజు ఓ ప్రకటనలో కోరారు. మండలంలోని రైతులు అధికసంఖ్యలో యాత్రలో పాల్గొనాలన్నారు.

సజనాపూర్‌లో గ్రామసభ

దామరగిద్ద : మండలంలోని సజనాపూర్, ఎర్సన్ పల్లిలలో రెవెన్యూ రికార్డుల శుద్ధికరణపై మంగళవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వీరభద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

దామరగిద్ద : శ్రావణమాసం సందర్భంగా మండలంలోని క్యాతన్ పల్లి గ్రామ వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక అలంకరణల మధ్య రుద్రాభిషేకం, త్రికాల పూజలు చేసి అన్నదానం చేపట్టారు.

ఉపాధ్యాయుల తీరుపై డీఈఓ ఆగ్రహం

ధన్వాడ : మండలంలోని కొంతమంది ఉపాధ్యాయుల తీరుపై డీఈఓ సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీలో నిర్వహించిన హెచ్ ఎంల సమావేశానికి గున్ముక్ల ఉన్నత పాఠశాల హెచ్ ఎం తిరుపతమ్మ గైర్హాజరై ఆమె స్థానంలో స్కూల్ అసిస్టెంట్ సుధాకర్ హాజరయ్యారు. ఈ విషయమై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి ఎస్ఏను బయటకు పంపారు. ఆయన తెచ్చిన రికార్డులను తీసుకోవడానికి నిరాకరించారు. అనంతరం హెచ్ ఎంల సమావేశంలో విద్యార్థుల ఆధార్ అప్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఐఈసీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సంగీత, హెచ్ ఎంలు సుదర్శన్ , చంద్రశేఖర్, జ్యోతి, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, వెంకట్రా ములు, సత్యనారాయణ, శేఖర్, బాల్‌రాజ్ తదితరులున్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

నారాయణపేట టౌన్ : స్వకుళ్ సాళి సమాజం (చేనేత) పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మాతా మరిగమ్మ దేవాలయంలో జీహ్వేశ్వర్ స్వామి, వినాయకుడు, ఈశ్వరుడు, నంది విగ్రహం ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా భవానీ మాతకు తెల్లవారుజామున అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల వేద మంత్రోశ్చారణల మధ్య దంపతులచే విగ్రహ ప్రతిష్ఠాపన హోమం చేసి భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో స్వకుళ్ సాళి సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న భక్తులు

'స్కాలర్‌షిప్ మంజూరు చేయాలి'

నారాయణపేట టౌన్ : మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్యకు సోమవారం ఆ సంఘం నాయకుడు యూసుఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

నారాయణపేట టౌన్ : రాయిచూర్‌లోని నవోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో చివరిరోజు నిర్మాల్యం, పంచామృత అభిషేకం, ప్రత్యేకపూజలతో స్వామిని ఆలంకరించారు. కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, సుచరిత, గందె చంద్రకాంత్ , వెంకటేశ్వర్‌రెడ్డి, హరినారాయణ భట్టడ్, గోటూర్ మహేశ్వర్‌రెడ్డి, వి.రాములు, సరాఫ్ నాగరాజ్, ప్రతాప్‌రెడ్డి, ఎం.రవి, కృష్ణా కోర్వార్, శ్రీపాద్, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

నారాయణపేట రూరల్ : రాయిచూర్‌లో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి నిర్వహించిన పూజల్లో టీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెళ్లిన వారిలో వేపూరి రాములు, బోయిన్‌పల్లి రాజు, వెంకట్రాములుగౌడ్, ఎం.వెంకటయ్య, సిద్దివడెప్ప, గవినోళ్ల విశ్వనాథ్, లక్ష్మయ్య, సుధాకర్‌బాబు, అంజనేయులు, ఎర్రెద్దుల వెంకటయ్య ఉన్నారు.

'పర్యావరణాన్ని కాపాడుదాం'

నారాయణపేట టౌన్ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని డివిజన్ ఫారెస్టు అధికారి నారాయణరావు అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ, మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి క్రీడా మైదానం వరకు ర్యాలీగా వెళ్లి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన దుకాణాలపై నేడు పంచనామా

నారాయణపేట టౌన్ : ఏళ్లుగా నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న ఏడు బినామీ దుకాణాలకు ఈనెల 22న మార్కెట్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో సూపర్ వైజర్ భారతి, ట్రేడర్ లక్ష్మణ్ తదితర సిబ్బంది తాళాలు వేశారు. దీనికి సంబంధించి మంగళవారం ఉదయం 11.30 గంటలకు స్థానిక తహసీల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి గోపాల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

జూరాల నుంచి విడుదలవుతున్న నీరు

కుడి కాలువకు **656** క్యూసెక్కులు
ఎడమ కాలువకు **900** క్యూసెక్కులు
సమాంతర కాలువకు **500** క్యూసెక్కులు
భీమా- **1420** క్యూసెక్కులు
నెట్టెంపాడుకు **750** క్యూసెక్కులు
కోయిల్‌సాగర్‌కు **315** క్యూసెక్కులు
విడుదలవుతున్నాయి.

జల ధార.. జూరాల



- రెండు దశాబ్దాలుగా సాగు నీటిని అందిస్తున్న ప్రాజెక్టు
- ప్రధాన కాల్వల ద్వారా లక్ష ఎకరాలకు నీరు
- కుడి కాల్వ కింద 35,657, ఎడమ కాల్వ కింద 69,084 ఎకరాలు
- 54 టీఎంసీల కేటాయింపునకు గాను వాడుకుంటున్నది 33 టీఎంసీలే..
- కల్వకుర్తి ద్వారా మరో రెండు లక్షల ఎకరాలు సాగు
- నెట్టెంపాడు పూర్తయితే మరింత పెరగనున్న ఆయకట్టు

దశాబ్దకాలంగా జూరాలకు వచ్చిన నీరు (టీఎంసీల్లో)

2001-02	457.690
2002-03	208.737
2003-04	143.629
2004-05	483.788
2005-06	1635.151
2006-07	1609.536
2007-08	1286.834
2008-09	595.667
2009-10	811.087
2010-11	814.459
2011-12	629.952
2012-13	180.542
2013-14	594.021
2014-15	378.901
2015-16	45.775
2016-17	371.163

(ఆంధ్రజ్యోతి, గద్వాల): కృష్ణా బేసిన్‌లో తెలంగాణలో కృష్ణానదిపై ఉన్న ఏకైక ప్రాజెక్టు జూరాల. 9.657 టీఎంసీల సామర్థ్యం తో ఎత్తి పోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తోంది. ప్రాజెక్టుకు కుడి, ఎడమ కాల్వలతోపాటు ఎక్కడా లేని విధంగా సమాంతర కాల్వ ఉంది. గత సంవత్సరం తొలిసారిగా నెట్టెంపాడు నుంచి లక్షన్నర ఎకరాలు, భీమా కింద రెండు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. ప్రస్తుతం నారాయణపూర్ డ్యాం నుంచి వరద నీరు వదలడంతో జూరాల నుంచి మూడు రోజులుగా నీటిని వదులుతున్నారు.

జూరాల ప్రస్థానం..

1980లో అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య శంకుస్థాపన చేశారు. 1980 నుంచి 1996 వరకు ప్రాజెక్టు నిర్మాణం కొనసాగింది. 1996లో తొలిసారిగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూరాల ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి అరకొరగా సాగు నీరు అందుతోంది. 2001 నుంచి కుడి, ఎడమ కాలువల కింద లక్ష ఎకరాలు సాగవుతోంది.

● కుడి, ఎడమ కాలువల ద్వారానే సాగు


కుడి కాల్వ కింద 35,657 ఎకరాలు, ఎడమ కాల్వ కింద 69,084 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఇదే కాలువలపైన రైతులు పంపుసెట్టు వేసుకొని అదనంగా మరో 50 వేల ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. ఎక్కువగా వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, ఆముదం, కందులు, మిరప పంటలు పండిస్తున్నారు.


ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు 55 టీఎంసీలు


కృష్ణా నదిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 55 టీఎంసీలు కేటాయింపులున్నా ప్రతి ఏటా 30 నుంచి 35 టీఎంసీల నీటిని వాడుకోలేని పరిస్థితి. భీమా-1, 2, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఆర్డీఎస్ పనులు పూర్తికాకపోవడం వల్లే పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదు. ఇవన్నీ పూర్తయితే జూరాల, ఆర్డీఎస్ కింద ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 7.80లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది.

ఎత్తిపోతల పథకాలు ఎప్పటికి పూర్తయ్యేనో..!

జూరాల ప్రాజెక్టు కింద ఉన్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం దశాబ్దకాలంగా పూర్తి కావడం లేదు. నెట్టెంపాడు కింద 9 ప్యాకేజీల్లో ఒక్క ప్యాకేజీ కూడా పూర్తి కాని పరిస్థితి. 1142 ఎకరాల భూసేకరణ పేరుతో ఇరిగేషన్ అధికారులు పనులను నిలిపివేశారు. పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు విడిచి వెళ్లారు. వారిని తిరిగి రప్పించలేక ఇరిగేషన్ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. మిగిలి ఉన్న పనులు పూర్తయితే రెండు లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది. ఇదే రీతిలో భీమా-1, 2 లోను, కోయిల్‌సాగర్‌లో, కల్వకుర్తిలో చాలా పనులు మిగిలి ఉండడంతో జూరాల నుంచి నీటిని ఆశించిన స్థాయిలో తీసుకోలేకపోతున్నారు.







జూరాల ప్రాజెక్టు నిర్మాణ దృశ్యాలు (ఫైల్)

- ముర్రుపాలు మరింత బలవర్ధకం ● శిశువుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష
- రోగనిరోధక శక్తిని పెంచుతాయి ● ఆరు నెలల వరకు కచ్చితంగా ఇవ్వాలి
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

అమ్మపాలు.. అమృతం



ప్రతి తల్లి బిడ్డకు జన్మనిస్తుంది. కానీ ఆ బిడ్డ ఆరోగ్యం విషయంలో ఆ తల్లికి అవగాహన లేకపోవడంతో కొన్ని అనర్థాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తల్లి పాలలో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం దాగి ఉందని తెలుసుకోవడం లేదు. కొంత మంది కొన్ని రకాల కారణాలతో బిడ్డకు పాలు ఇవ్వడం లేదు. కొందరు డబ్బాపాలు, మరి కొందరు పొడరు పాలు తాగిస్తున్నారు. దీంతో పుట్టిన పిల్లలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. తల్లిపాల ప్రాధాన్యాన్ని తెలియజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు కొనసాగనున్న వారోత్సవాల నేపథ్యంలో తల్లిపాల ప్రాధాన్యం, అందులోని పోషక విలువలు, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం తదితర అంశాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ (వైద్యవిభాగం) : అమ్మపాలు అమృతంతో సమానం. తల్లి పాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని, పుట్టిన గంట లోపల వచ్చే ముర్రుపాలు మరింత బలవర్ధకమైనవని వైద్యులు సూచిస్తున్నారు. కానీ కొన్ని అపోహలతో అంతటి విలువైన ముర్రుపాలను నేల పాలు చేస్తున్నారు. అందులో రోగ నిరోధక శక్తిని పెంచే పోషకాలు ఎన్నో ఉంటాయని ప్రతి తల్లి తెలుసుకోవలసిన అవసరం ఉంది. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే తాగించాలని సూచిస్తున్నారు.

పాలిచ్చే వారి సంఖ్య తగ్గుతోంది

పిల్లల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర వెలకట్టలేనిది. అంతే కాకుండా పోతపాలతో సమస్యలు వస్తాయని శాస్త్రీయంగా రుజువు ఉన్నప్పటికీ తల్లిపాలు ఇచ్చే వారి సంఖ్య తక్కువగా ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం దేశంలో ఏడాదికి 26 మిలియన్ల పిల్లలు పుడుతున్నారు. దీన్నిబట్టి ప్రతి రోజు 70 వేల వరకు జన్మనిస్తున్నారు. అయితే ఇందులో కేవలం 41 శాతం మంది మహిళలు మాత్రమే పుట్టిన గంటలో తల్లిపాలు తాగిస్తున్నారు. కొంత మంది మహిళలు తమ అందాన్ని కాపాడుకోవడానికి పిల్లలకు పాలు పట్టడం లేదు. తల్లిపాల ప్రాముఖ్యంపై అవగాహన లేక మూడు నెలల నుంచే తల్లిపాలు ఆపి వేసి ఇతర ఆహార పదార్థాలు తినిపిస్తున్నారు.

ముర్రు పాలు.. పోషకాల సిరులు

గ్రామీణ ప్రాంతాల్లో ముర్రుపాలపై అపోహలు ఉన్నాయి. కానీ అవి అపోహలు మాత్రమే. వాస్తవానికి ముర్రుపాలల్లో ఉన్న పోషకాలు ఏ ఇతర పదార్థాలలో ఉండవనేది నగ్నసత్యం. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపల ముర్రుపాలు ఇవ్వాలి. ఇందులో హై ప్రోటీన్స్, సోడియం క్లోరైడ్, కార్బోహైడ్రేడ్స్, ఫ్యాట్, పొటాషియం, ఇమినోగ్లోబిన్ - ఏ, బీ, ఎంలు ఉంటాయి. ఇన్ని పోషకాలున్న పాలను బిడ్డకు తాగించడం వల్ల ఆరు నెలల వరకు ఎలాంటి వ్యాధులూ సంక్రమించవు. అంతేకాకుండా వారిలో ఐక్యూ కూడా విపరీతంగా పెరుగుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

తల్లిపాలలో పోషకాలెన్నో..

పుట్టిన బిడ్డకు కచ్చితంగా ఆరు నెలల వరకు చుక్క నీటిని కూడా తాగించకుండా కేవలం తల్లిపాలనే తాగించాలి. ఈ పాలలో అనేక రకాలైన ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేడ్, లైకోజైన్ల వంటి ఎన్నో రకాలైన పోషకాలు ఉంటాయి. తల్లిపాలను తాగించడం వల్ల ఐదు నెలల్లో బిడ్డ ఎదుగుదల వేగంగా ఉంటుంది. అదే సంవత్సరానికి మూడింతలవుతుంది. జీర్ణవ్యవస్థ సాఫీగా ఉంటుంది. ఇన్ ఫెక్షన్లు దరి చేరవు. ఇందులోని ఇంటర్‌సెరాన్ యాంటీ వైరల్‌గా పనిచేస్తుంది. అదేవిధంగా లాంగ్ చైన్ ప్యాటియాసిస్ ఉండడం వలన మెదడు చురుకుగా పనిచేస్తుంది. తల్లిపాలు తాగే పిల్లల్లో ఐక్యూ కూడా ఎక్కువగా ఉంటుంది.

తల్లిపాలతో ఎన్నో రోగాలు దూరం

బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన ఎన్నో రోగాల నుంచి వారిని కాపాడవచ్చు. తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉండడం వలన డయేరియల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. తల్లిపాలు తాగే పిల్లల్లో భవిష్యత్తులో అస్తమా, హైబీపీ, అలర్జీ, చైల్డ్‌హుడ్ క్యాన్సర్, గుండె జబ్బులు వంటి రోగాలు రావని ఇటీవల డబ్ల్యూహెచ్‌వో నిర్వహించిన సర్వేలో తేలింది. గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండేళ్ల వరకు తల్లిపాలు ఇవ్వాలని నిర్ణయించింది. కాని ప్రస్తుతం దాన్ని నాలుగు సంవత్సరాలుగా ప్రకటించింది. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలనే ఉద్దేశంతోనే మహిళా ఉద్యోగినులకు ఆరు నెలల సెలవు కూడా మంజూరు చేస్తోంది. అయితే ప్రతి తల్లి తన బిడ్డకు కూర్చొని మాత్రమే పాలు ఇవ్వాలి. కంగారు తన బిడ్డను ఏ విధంగా సంరక్షిస్తుందో అలాగే బాలింతలు కూడా ఆ పద్ధతిని పాటించాలి. పాలు ఇచ్చిన తర్వాత భుజంపై వేసుకొని బిడ్డ డేపు తీసే వరకు వీపుపై నిమరాలి. మెల్లగా తట్టాలి. అప్పుడే బిడ్డకు పాలు జీర్ణమవుతాయి.

- డా. పరంజ్యోతి, చిన్నపిల్లల వైద్య విభాగం, హెచ్‌వోడి జనరల్ ఆసుపత్రి





అమ్మకూ ఆరోగ్యం

శిశువులకు పాలివ్వడం వల్ల తల్లులకు కూడా కొన్ని రకాల వ్యాధులు రాకుండా ఉంటాయి. ప్రధానంగా బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను నివారిస్తుంది. బిడ్డకు, తల్లికీ మధ్య మానసిక అనుబంధం పెరుగుతుంది. అంతేకాకుండా తొందరగా మరో గర్భం రాకుండా ఉంటుంది. అయితే ప్రసవం అనంతరం తల్లి బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే బిడ్డకు సరిపడినన్ని పాలు ఉత్పత్తి అవుతాయి. బిడ్డకు పాలిచ్చే సమయంలో 2,200 కిలో కెలరీల ఆహారాన్ని తీసుకోవాలి. ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్లు, ఫ్యాట్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. మాంసం, చేపలు, పాలతో తయారు చేసిన పదార్థాలు, గుడ్లు, మొలకలు, పండ్లు, ఆకుకూరలు, కాయగూరలు, లివర్ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

- డాక్టర్ రాధ, గైనిక్ విభాగం, హెచ్‌వోడీ, జనరల్ ఆసుపత్రి



ర్యాలీలు, ఇంటింటి ప్రచారం

తల్లిపాలపై అందరికీ పరిపూర్ణ అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తాం. ఇంటింటికీ వెళ్లి తల్లిపాల ఆవశ్యకతను వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హెల్త్, అంగన్ వాడీ కేంద్రాల యంత్రాంగం ఈ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమవుతోంది.

- సుధాకర్‌లాల్, స్త్రీవ్యాధి నిపుణులు, నాగర్‌కర్నూల్



బతుకు భరోసా ఏదీ..?

● ఉదండాపూర్‌వాసుల ఆవేదన ● ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు ● భూములు కోల్పోయేవారికి మెరుగైన పరిహారం కోసం విన్నపం ● ప్రభుత్వ స్పష్టత కోసం ఎదురుచూపు



" మాకు పదెకరాల భూమి ఉంది. ఇద్దరు కొడుకులు. ఇద్దరికీ పెండ్లి చేసిన. అందరికీ సరిపోయే ఇల్లుంది. రెండు జతల ఎడ్లున్నాయి. పాడికి బర్రెలున్నాయి. నాకు గవర్నమెంట్ నుంచి పింఛన్ కూడా వస్తుంది. మాభూమి, మా ఊరే మాకు ఆధారం. ఇంటిల్లిపాదిమి చేలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడున్నట్లుండి మాకు భూమి లేకుండా, ఊరూ లేకుండా చేస్తే నా బిడ్డలు బతికేదెట్లా.? మాకు బతుకులు లేకుండా చేసి డ్యాము కడతామంటే ఎలా?" ఉదండాపూర్‌కు చెందిన రైతు గోద చంద్రయ్య ఆవేదన ఇదీ...



" నాకున్న ఒకేఒక్కబిడ్డకు పెళ్లి చేసి అల్లుడిని ఇక్కడికే తెచ్చుకున్నాం. నా ఇద్దరు మనువళ్లని సదివించుకుంటున్నాం. మాకు 5.20 ఎకరాల భూమి ఉంది. మక్కలు, పత్తి పండిస్తాం. నిరుడే రూ.20 లక్షలదాకా ఖర్చు పెట్టి ఇల్లు కట్టించుకున్నాం. ఇప్పుడు డ్యామ్‌కడితే మా ఇల్లుని, భూమిని వదలి పోవాలంటున్నారు. ఇదేమి కష్టం. పుట్టినప్పటి నుంచి మాకు ఈ ఊరు తప్ప వేరే ఆదెరవు లేదు. నిండా ముంచితే మేం ఎక్కడికి పోవాలి." మహిళా రైతు గొండ్యాల సత్యమ్మ ఆందోళన ఇదీ..



" నా భర్త చనిపోయిండు. మాకు భూమి లేదు. ఊరిని నమ్ముకొని కూలినాలి చేసుకొని నా ఇద్దరు బిడ్డలను చదవించుకుంటున్నా. ఊరినే నమ్ముకొని బతుకుతున్న నాకు ఊరేలేకుంటే ఆధారం ఎవరు? మాలాంటి వారికి దారి చూపించాకే ప్రభుత్వం డ్యాము కట్టాలి." ఉదండాపూర్ గ్రామంలోని మహిళా రైతు కూలీ లక్ష్మమ్మ వేడుకోలు ఇది..



" నాకు నాలుగెకరాల భూమి ఉంది. దాన్ని చేసుకుంటూ మరో 20 బర్రెలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం. నాకు నలుగురు పిల్లలు. ముగ్గురమ్మాయిలు, ఒక అబ్బాయి. నలుగురినీ డిగ్రీ చదివిస్తున్నా. ఇంటిల్లిపాదిమి ఉండేందుకు సరిపోయేంత ఇల్లు ఉంది. ఊరిని, భూమిని నమ్ముకొని పాడిని చేసుకుంటూ నా బిడ్డలను చదివించుకుంటూ గుట్టుగా జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు ఊరు ఖాళీ చేస్తే, వేరే చోట నాకు ఉపాధి ఏముంటుంది? నా బిడ్డల్ని చదవించేది ఎలా? వారికి పెళ్ళిళ్లు చేసేది ఎలా? మా గోసలు తీర్చాకే ఇక్కడ డ్యామ్ కట్టాలి." ఇది పాడిరైతు పెంటయ్య ఆవేదన...



" నాకు 200 గొర్రెలు, అయిదెకరాల భూమి ఉంది. పొలం పనిచేసుకుంటూ, గొర్రెలను పెంచుకుంటూ ఉంటాం. గొర్రెల పెంపకం ఆధారంగా జీవితంలో స్థిరపడ్డాం. డ్యామ్ కడితే మంచిదే. కానీ వేరేచోట నేను గొర్రెలు మేపుకునేందుకు వసతి ఉంటుందో? ఉండదో? తెలియడం లేదు. గొర్రెలు పెంచుకునే అవకాశం లేని చోట మాకు ఊరుకట్టిస్తే నా జీవనం అతలాకుతలమే అవుతుంది. మాబాధను కూడా ప్రభుత్వం గమనించాలి." ఇదీ గ్రామానికి చెందిన గొర్రెలపెంపకందారు నాగయ్య వెత..

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతిప్రతినిధి) : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో ప్రతిపాదించిన 18 టీఎంసీల ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ముంపునకు లోనయ్యే ఉదండాపూర్ గ్రామస్థుల ఆవేదన ఇదీ.. ప్రాజెక్టులు నిర్మించి, ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి తామెవరమూ వ్యతిరేకం కాదని, వెలుగు కోసం కొవ్వొత్తిలా కరిగిపోయే మాకు బతుకుపై భరోసా ఇవ్వాలని ఈ గ్రామస్థులు కోరుతున్నారు. ప్రతిపాదిత రిజర్వాయర్ కింద ఉదండాపూర్, వల్లూరు గ్రామాలతో పాటు తుమ్మలకుంటతండా, రేగడిపట్టెతండా, సున్నంగుట్టతండా, ఒంటిగుడిసెతండా, చీమగడ్డ తండా మునకకు గురవుతున్నాయి. ఈ ఆవాసాలతో పాటు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఆయా గ్రామాల పరిధిలోని సుమారు 5542.32 ఎకరాల భూమి కూడా ముంపునకు లోనవుతోంది. భూములు, ఇళ్లు కోల్పోతున్న నేపథ్యంలో ఇక్కడి నిర్వాసితులు మెరుగైన పరిహారం ఇచ్చి, తమ జీవితాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు. భూములకి ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారం, గ్రామంలో ఇళ్లు కోల్పోయేవారికి ఇచ్చే పరిహారం విషయాల్లో సంతృప్తిగా లేని నిర్వాసితులు తమకు మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

సమగ్ర గ్రామీణ వ్యవస్థకు నిదర్శనం ఉదండాపూర్

1200 కుటుంబాలు, 750 ఇళ్లుఉన్న ఉదండాపూర్‌లో సూమారు 3500 మంది జనాభా ఉన్నది. సగటు గ్రామానికి నిదర్శనంగా ఈ గ్రామంలోని ప్రజలు వ్యవసాయం, గొర్రెలు, మేకల పెంపకం, పాడిపశువుల పెంపకం, చేతివృత్తులు, పరిసరాల్లో ఏర్పాటైన కంపెనీల్లో చిన్న ఉద్యోగాలు, సమీప పట్టణాల్లో పెయింటింగులు, ఇళ్ల నిర్మాణ పనులు చేసుకునేవారు, ఆటోలు నడుపుతూ జీవనం సాగించేవారు, గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేసుకొని జీవించే వారు ఉన్నారు. గ్రామంలో దాదాపు 200 పైచిలుకు కుటుంబాలున్న గొర్రెల పెంపకందార్లు సుమారు 10వేల పైచిలుకు గొర్రెలను పెంచుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. సాగునీటి వనరులు లేని గ్రామంలో బోరుబావులు, వర్షాధారంగా పంటలు సాగు చేస్తున్నారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్న అటవీప్రాంతాన్ని ఆసరాగా చేసుకొని గొర్రెల పెంపకం, పాడిపశువుల పెంపకం కొనసాగుతోంది. గ్రామంలోని మొత్తం కుటుంబాల్లో దాదాపు 85శాతం చిన్న,సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలే ఉండడం ఇక్కడి ప్రజల స్థితిగతులను తెలియజేస్తోంది.

చుట్టూ అభివృద్ధి చెందడంతో ఇక్కడి భూములకు మంచి ధర

ఉదండాపూర్‌కు నలువైపులా ఒకవైపు పోలేపల్లి సెజ్, ఇంకోవైపు జాతీయరహదారి, మరోవైపు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు గ్రామాన్ని ఆనుకొని చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. దీంతో ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు, ఈ ప్రాంతంలోని భూములకు కూడా మంచి డిమాండ్ ఉంది. ఎకరా భూమి కనీసం రూ.15లక్షల వరకు పలుకుతోంది.

భూములకు తక్కువ ధర నిర్ధారించారని నిర్వాసితుల ఆవేదన:

ఉదండాపూర్ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయే వారికి ఇచ్చే పరిహారంలో భూములకు తక్కువ ధర నిర్ధారించారని నిర్వాసితులు వాపోతున్నారు. చుట్టూ పరిశ్రమలు, సెజ్ ఉన్ననేపథ్యంలో ఇప్పటికే ఇక్కడ ఎకరా భూమి కనీసం రూ.15లక్షలు పలుకుతోందని, దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఎకరా మెట్టభూమికి రూ.5.50లక్షలు, తరి భూమికి రూ.6.50లక్షలు నిర్ధారించడం తగదని నిర్వాసితులు చెబుతున్నారు. ఇక్కడున్న మార్కెట్ ధర ఆధారంగా భూములకు ధర కట్టించాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాన్ని ఖాళీ చేస్తే జీవనోపాధి దెబ్బతింటుందనే ఆందోళన:

భూములు,ఇళ్లకు పరిహారం తీసుకొని వేరేచోటకు వెళితే అక్కడ తమకు జీవనోపాధి ఎలా అని ఉదండాపూర్ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయకూలీలు, గొర్రెల పెంపకందారులు, చేతివృత్తుల వారు ఈ విషయంపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామాన్ని ఆధారంగా చేసుకొని తామంతా ఏదోరకంగా ఉపాధి పొందుతున్నామని, ఇప్పుడున్నట్లుండి వేరేచోటకు పోతే తమ జీవనానికి భద్రత ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ తాము చేసే పని అక్కడ అవసరమవుతుందా? అని ఒకరు ప్రశ్నిస్తే, ఇప్పుడు గ్రామంలో ఉంటూ సమీపంలోని పరిశ్రమల్లో, పట్టణాల్లో పనులు చేసుకుంటూ జీవితం సాగిస్తున్నామని, వేరేచోటకు వెళితే ఈ ఉపాధి కొనసాగించగలుగుతామా? అని ఆవేదన పడుతున్నారు. భూములు, ఇళ్లకు పరిహారమే కాకుండా తమ జీవనోపాధికి కూడా ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



ఉదండాపురం గ్రామపంచాయతీ

8 ఎకరాల భూమి, 20మేకలున్న నేను వేరే చోట ఎలా బతికేది

నాకు 8 ఎకరాల భూమి, 20మేకలున్నాయి. భూమి చేసుకుంటూ, మేకలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. ఇప్పుడు భూమిని వదులుకొని, ఊరును వదులుకొని వేరేచోటకు పోతే అక్కడ నాకు ఈ జీవనోపాధి ఉంటుందా? వేరే పని తెలియని మేం ఎలా బతకాలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

- సాయిలు, ఉదండాపూర్ వాసి

బతకుపై భరోసా ఇచ్చాకే ఊరు విడుస్తాం

భూములు, ఇళ్లు కోల్పోయే మాకు భవిష్యత్ పై భరోసా దక్కడం లేదు. భూములకు తక్కువ ధర ఇస్తామంటున్నారు. వేరేచోటకు వెళితే జీవనోపాధి ఎలా కల్పిస్తారో చెప్పడం లేదు. ఇక్కడి మార్కెట్ ధరకనుగుణంగా భూములకు ఎకరాకు రూ.15లక్షల పరిహారంతో పాటు, ఊరువిడిచి వెళ్లే వారికి జీవనోపాధులపైనా స్పష్టమైన భరోసా ప్రభుత్వం నుంచి రావాలి. అప్పుడే మేం గ్రామాన్ని విడిచి, ప్రాజెక్టు పనులకు సహకరిస్తాం.

- రామాంజనేయులు, ఉదండాపూర్ వాసి

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.


మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప.

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105^{th} Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the 14^{th} President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**

1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1	6) 4	11) 4	18) 3	25) 4	32) 1
2) 1	7) 2	12) 2	19)4	26) 3	33) 4
3) 3	8) 4	13) 3	20) 1	27) 4	34) 1
4) 3	9) 1	14) 2	21) 4	28) 1	35) 2
5) 3	10) 3	15) 4	22) 3	29) 3	36) 4
		16) 4	23) 4	30) 3	37) 4
		17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్ మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
